# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 10, జులై 2024 16 పేజీలు


## ప్రభుత్వ కార్యక్రమాలను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలి





2లో...

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- పెండింగ్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు పూర్తి చేయాలి
- విద్యార్థుల ఏకరూప దుస్తులు, పాఠ్యాంశ పుస్తకాల పంపిణీ పూర్తి
- సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.

# పండించే రైతుకే పంట సాయం..!



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: దున్నేవాడికి భూమి ఈ నినాదం ఈ ప్రాంతంలో ఒకప్పుడు చాలా మంది భూస్వాముల వెన్నులో వణుకు పుట్టించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు తాజాగా రైతు భరోసా విషయంలో పండించే రైతుకే పంటసాయం అనే సరికొత్త నినాదం తెరపైకి వచ్చింది. రైతు భరోసాపై రైతులు, ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ ఈనెల 19 నుంచి కరీంనగర్‌లో ప్రారంభం కానుంది. ప్రజాభిప్రాయ సేకరణకు సంబంధించిన వర్క్‌షాప్ నిర్వహణకు మొట్ట మొదటిగా ఉమ్మడి ఖమ్మంజిల్లా నుంచి శ్రీకారం చుట్టనున్నారు.

- రైతు భరోసాపై నేడు మంత్రుల వర్క్‌షాప్
- నేడు ప్రజాభిప్రాయ సేకరణ ఖమ్మం నుంచి మొదలు
- 19 నుంచి కరీంనగర్‌లో ప్రారంభం
- నేడు ఖమ్మంలో డిప్యూటీ సీఎంతో సహా ముగ్గురు మంత్రుల సమావేశం

2లో..

## ఇంటింటా ఇన్నోవేటర్‌లో కరీంనగర్‌కు మంచి గుర్తింపు తేవాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



2లో...

కరీంనగర్, ప్రభాతవార్త: ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి ప్రజలు జిల్లా నుంచి పెద్ద ఎత్తున ఆవిష్కరణలు పంపించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. తద్వారా చక్కని ఆవిష్కరణలతో కరీంనగర్‌కు మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు.






## వేలం ఆపకుంటే రేవంత్, కిషన్ రెడ్డి ఖబర్దార్



వివరాలు 2వ పేజీలో...

- బయట పడ్డ కాంగ్రెస్, బీజేపీ దోస్తానా
- సింగరేణి రక్షణకు తుది శ్వాస వరకు పోరాడుతాం
- కార్మిక పోరాటాలకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హెచ్చరిక

గోదావరిఖని, ప్రభాతవార్త: బొగ్గు గనుల వేలాన్ని తక్షణమే నిలిపివేయకుంటే ప్రజా క్షేత్రం గుణపాఠం తప్పదని రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల ఈశ్వర్ హెచ్చరించారు.













# ప్రభుత్వ కార్యక్రమాలను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలి

మొదటి పేజీ తరువాయి...

మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్లు జె.అరుణశ్రీ, జివి.శ్యాంప్రసాద్ లాల్‌లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. వన మహోత్సవం, ప్రజా పాలన, సహాయ కేంద్రాల నిర్వహణ, మహిళా శక్తి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, వానాకాలం పంట సాగు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ, పెండింగ్ దరణి దరఖాస్తుల పరిష్కారం, ఉద్యోగుల సాధారణ బదిలీలు వంటి పలు అంశాలను సిఎస్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమం కింద నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటే ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లాలో ప్రముఖమైన ప్రదేశాలలో మహిళా సంఘాలచే అమ్మ క్యాంటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి చివరి దశ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. వానాకాలం ప్రారంభమై వర్షాలు పడుతున్న నేపథ్యంలో పంటలు సాగు పెరుగుతుందని, రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేవిధంగా చూడాలని అన్నారు. సీజనల్ వ్యాధుల



నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ ధరణి దరఖాస్తులను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లా స్థాయి క్యాడర్ ఉద్యోగుల బదిలీకి సంబంధించి 4 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసున్న ఉద్యోగు జాబితా, ప్రస్తుతం ఖాళీల జాబితా శాఖల వారిగా ప్రదర్శించామని, 12 వరకు బదిలీల దరఖాస్తులను స్వీకరించి, పారదర్శకంగా బదిలీల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో మంథని ఆర్డీఓ వి.హనుమ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, జడ్పి సిఈఓనరేందర్, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్‌ఖాన్, ఈఈ పిఆర్, ఆర్అండ్‌బి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు తదితరులున్నారు.

# వేలం ఆపకుంటే రేవంత్, కిషన్ రెడ్డి ఖబర్దార్

మొదటి పేజీ తరువాయి...

మంగళవారం గోదావరిఖనిలోని టిబిజికెఎస్ కేంద్ర కార్యాలయంలో బొగ్గు గనుల వేలానికి నిరసనగా జరిగిన కార్మిక సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల ముందు సింగరేణిని రక్షిస్తామని గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి బిజెపికి వంత పాడటం సిగ్గు చేటని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడమే ధ్యేయంగా బిజెపి పని చేస్తున్న విషయాన్ని కార్మికులు గమనించాలని కోరారు. బొగ్గు గనుల వేలాన్ని ప్రారంభించింది కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే, వారి బాటలోనే బిజెపి పయనించి ప్రజల, ప్రభుత్వ రంగ సంస్థల ఊపిరి తీస్తున్నదని ఆయన ఆవేదన వ్యక్త పరిచారు. లక్షలాది మందికి జీవితాన్ని ప్రసాదించిన సింగరేణి సంస్థను కాపాడుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. బలమైన కార్మిక ఉద్యమాల ద్వారానే సింగరేణి సంస్థను ఆదుకుంటామని స్పష్టం చేశారు. నాలుగు బొగ్గు గనుల వేలంతోనే ఈ ప్రక్రియ ఆగదని, సింగరేణిని నష్టాల బూచి చూపి మూసివేసే వరకు కాంగ్రెస్, బిజెపి నాయకులు పని చేస్తారని పేర్కొన్నారు. ఐక్య పోరాటాల ద్వారా సింగరేణి సంస్థను కాపాడుకోవడానికి రాజకీయాలకు అతీతంగా కార్మిక సంఘాలు, పార్టీలు ముందుకు రావాలని





పిలుపునిచ్చారు. సింగరేణిలో ప్రస్తుతం పని చేస్తున్న 50శాత మందికి టిఆర్ఎస్ ప్రభుత్వమే ఉద్యోగాలు కల్పించిన విషయాన్ని మరిచిపోరాదని అన్నారు. టిబిజికెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, సీనియర్ నాయకులు కౌశిక హరి, టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ్మూర్తి, తదితరులతోపాటు టిబిజికెఎస్ కేంద్ర కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# నిర్దేశిత గడువులోగా ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలి

**మహిళ శక్తి కింద ఆర్థికంగా మహిళలు నిలదొక్కుకునేలా చర్యలు**
**పెండింగ్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు పూర్తి చేయాలి**
**విద్యార్థుల ఏకరూప దుస్తులు,పాఠ్యాంశ పుస్తకాల పంపిణీ పూర్తి**
**సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు**
**పెండింగ్ ధరణి ధరఖాస్తుల పరిష్కారం దిశగా ప్రత్యేక శ్రద్ధ వహించాలి**
**ఉద్యోగుల బదిలీల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలి**
**జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన**
**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**






**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.మంగళవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్రస్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.వన మహోత్సవం,ప్రజాపాలన సహాయ కేంద్రాల నిర్వహణ,మహిళ శక్తి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు,వానకాలం పంటల సాగు,సీజనల్ వ్యాధుల నియంత్రణ,ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తులు,పాఠ్యపుస్తకాల పంపిణీ,పెండింగ్ ధరణి ధరఖాస్తుల పరిష్కారం,ఉద్యోగుల సాధారణ బదిలీలు వంటి పలు అంశాలను సిఎస్ సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమం కింద నిర్దేశించిన లక్ష్యం మేరకు అవసరమైన మేర మొక్కలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని మొక్కలు నాటే ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు.మహిళాశక్తి కార్యక్రమంలో ద్వారా మహిళలు ఆర్థికంగా నిలదుక్కుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఇందులో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు,మహిళ సంఘాల చే విద్యార్థుల ఏకరూప దుస్తులు కుట్టడం నిర్వహించామని ప్రస్తుతం క్యాంటీన్లు మీసేవా కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు936 నూతన మీ సేవా కేంద్రాల ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆసక్తి,అర్హత గల మహిళల గుర్తింపు,వారి శిక్షణ,రూ.2.5 లక్షల బ్యాంకు లింకేజ్ రుణం వంటి అంశాలను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని సిఎస్ అన్నారు.వానాకాలం ప్రారంభమై మంచి వర్షాలు పడుతున్న నేపథ్యంలో పంటల సాగు పెరుగుతుందని రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉండే విదంగా చూడాలని అన్నారు.సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని,డెంగ్యూ,మలేరియా కేసుల వ్యాప్తి అరికట్టాలని స్తానిక సంస్థల అదికారులు పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని నీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు.పెండింగ్ ధరణి ధరఖాస్తులను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని ప్రభుత్వ ఉద్యోగుల బదిలీ ప్రక్రియ జిల్లా స్తాయిలో పారదర్శకంగా నిర్వహించాలని ప్రభుత్వ ఉత్తర్వులు నిబందనలు తూచ తప్పకుండా పాటించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ బి.సత్యప్రసాద్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ రఘువరన్,వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా ఇన్నోవేటర్‌లో కరీంనగర్‌కు మంచి గుర్తింపు తేవాలి

మొదటి పేజీ తరువాయి...

బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గత ఏడాది కరీంనగర్ జిల్లా నుంచి 100 ఆవిష్కరణలు వచ్చాయని తెలిపారు. ఈ సంవత్సరం అంతకంటే ఎక్కువగా ఆవిష్కరణలు చేయాలని సూచించారు. ఇందుకు వయసుతో నిమిత్తం లేదని, విద్యార్థులు, యువత, వృద్ధులు ఎవరైనా ఏ సమస్యపైన అయినా ఆవిష్కరణ చేయవచ్చని పేర్కొన్నారు. ఆవిష్కరణలు ఆగస్టు మూడో తేదీలోగా పంపించాలని సూచించారు. ఆవిష్కరణలకు సంబంధించిన నాలుగు ఫోటోలు, 100 పదాలు, రెండు నిమిషాలు నిడివి గల వీడియో ఆవిష్కరణ పేరు, సెల్ నెంబరు, వృత్తి, పూర్తి వివరాలు 9100678543 వాట్సాప్ నంబర్‌కు పంపించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, ఈడీఎం శ్రీరామ్ శ్రీనివాస్ రెడ్డి, ఇంటింటా ఇన్నోవేటర్ జిల్లా కోఆర్డినేటర్ మణిదీప్, అధికారులు పాల్గొన్నారు.

# పండించే రైతుకే పంట సాయం..!

మొదటి పేజీ తరువాయి...

రైతు భరోసా పథకం కింద రైతులకు చేసే సాయంపంట సాయం ఎలా చేయాలి? ఎవరికి ఇవ్వాలి అనే అంశంపై ప్రజలనుంచి ప్రభుత్వం విస్తృతంగా అభిప్రాయాలను సేకరించింది. ఇందులో పంట పండించే వాడికే సాయం అందించాలని కొత్త నినాదం వినిపిస్తోంది. నిజంగా పంట పండించే వాండికి పంటసాయం అనేది స్థూలంగా చూసినప్పుడు ఇదే సరైన న్యాయం అనిపిస్తుంది అయితే మరికొంత మంది పంట పండించటం చేతకాక తమ పోలాలను కౌలుకు ఇచ్చుకున్న రైతుల సంగతేంటి అనేది ఇప్పుడు చాలా మంది రైతులను వేదిస్తున్న ప్రశ్న. ఎన్ని ఎకరాలు ఉన్న రైతుకు రైతు భరోసా ఇవ్వాలి పంట పండించే రైతుకే ఇవ్వాలా భూమి కౌలుకు ఇచ్చుకున్న రైతుకు కూడా ఇవ్వాలా ఒక వేళ భూమి కౌలుకు ఇచ్చుకున్న రైతుకు రైతు భరోసా ఇస్తే ఆభూమిలో పంట పండించిన నష్టపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నా కౌలు రైతుకు పంటసాయం ఇవ్వకుంటే అన్యాయం కాదా మరి ఇటు రైతుకు అటు కౌలు రైతుకు పంట సాయం ఇవ్వకుంటే అన్యాయం కాదా మరి ఇటు రైతుకు అటు కౌలు రైతుకు పంట సాయం ఇవ్వడం ఎలా సాధ్యం... ఈ మొత్తం అంశాలపై రైతుల నుంచే సమగ్రమైన అభిప్రాయసేకరణ చేసేందుకు రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చైర్మన్‌గా ఏర్పడి రైతు భరోసా మంత్రి ఉపవర్గ ఉప సంఘం దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా రైతుల నుంచి ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేస్తోంది. అందులో భాగంగానే ఈ నెల 10వ తేది అంటే నేడు ఖమ్మంలో ఇదే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించేందుకు రైతు భరోసా ఉప సంఘం అధ్యక్షులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో సహా మంత్రులు వర్క్‌షాప్ నిర్వహించి రైతు భరోసాపై నూతన మార్గదర్శకాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి సూచనలు చేయనున్నారు. దీంతో పాటు రాష్ట్రంలోని రైతాంగానికి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15లోపు రైతులకు సంబంధించిన రెండు లక్షల రూపాయల రుణాలను మాఫీ చేసే విషయంలో కూడా ఈ వర్క్‌షాప్‌లో రైతాంగానికి తీపి కబురు చెప్పనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన మాదిరిగా రైతుబంధు కింద భూస్వాములకు కూడా పంటసాయం ఇచ్చే సాంప్రదాయానికి చెక్ పెట్టనుంది. గతంలో వందల ఎకరాలు ఉన్న భూస్వాములకు కూడా ప్రజల సొమ్మును రైతుబంధు రూపంలో ప్రభుత్వం దోచిపెట్టిందని తీవ్ర విమర్శలు ఉన్నాయి. అదే విధంగా పంటలకు పనికిరాని భూములకు ధరణిలో వ్యవసాయభూమిగా చూపించుకొని కొందరు రియల్ ఎస్టేట్ ఆసాములకు కూడా రైతుబంధు అందింది. అయితే గత ప్రభుత్వం ఇంత పెద్ద ఎత్తున ప్రజాధనాన్ని భూస్వాములకు అందించినప్పటికి భూమిని నమ్ముకొని వ్యవసాయం చేసి అప్పులు పాలై ఆత్మహత్యలు చేసుకునే కవులు రైతును మాత్రం అసలు రైతుగానే గుర్తించలేదు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం రైతుభరోసా పథకం కింద కవులు రైతులకు కూడా పంట సాయం చేసేందుకు సిద్ధమవుతోంది. ఈ విషయంలోనే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కొందరు అడిగిన ప్రశ్నలకు సమాదానం చెబుతూ కౌలుకు ఇచ్చే రైతు కౌలుకు ఇచ్చే రైతు కౌలుకు తీసుకునే రైతు పంటసాయం విషయంలో ముందే మాట్లాడుకోవాలని పంట ఎవరు పండిస్తారు సహాయం వారే పొందుతారని ఒక సంకేతాన్ని వారికి ఇచ్చారు. అంటే పండించే వాడికే పంట సాయం అనే గొప్ప నినాదం రైతు భరోసా పథకం విషయంలో ముందుకు వస్తున్నట్లు రైతాంగంలో విస్తృతంగా చర్చ జరుగుతోంది. అయితే ప్రభుత్వం ఎటువంటి మార్గదర్శకాలను రూపొందిస్తుందో ఏ స్థాయి రైతుకుసాయం ఇస్తుందో ఎవరిని ఎలా ఆదుకుంటుందో ఈ ప్రజాభిప్రాయ సేకరణ తర్వాత స్పష్టంగా తెలియజేసే అవకాశం ఉంది.

**తొమ్మిది రోజుల పాటు సాగనున్న అభిప్రాయ సేకరణ ...** రైతు భరోసా పథకం మార్గదర్శకాలు రూపొందించేందుకు వీలుగా అభిప్రాయ సేకరణకు వర్క్‌షాపులు ఈ విధంగా జరగనున్నాయి. మొట్ట మొదటి వర్క్‌షాపు ఈనెల 10వ తేదిన ఉమ్మడి ఖమ్మంజిల్లాలో నిర్వహిస్తుండగా, 11వ తేదిన అదిలాబాద్, 12వ తేదిన మహబూబ్‌నగర్, 13వ తేదిన వరంగల్, 16వ తేదిన సంగారెడ్డి, మెదక్ 18వ తేదిన నిజామాబాద్, 19వ తేదిన కరీంనగర్, 22వ తేదిన నల్గొండ, 23వ తేదిన రంగారెడ్డి ఉమ్మడి జిల్లాలో ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. రైతులు ప్రజల నుండి విస్తృతంగా అభిప్రాయాలను సేకరించి సమగ్ర అధ్యాయనం తర్వాత మార్గదర్శకాలు రూపొందించి రైతులకు సరైన మేలు జరిగే విధంగా ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద నిధులు విడుదల చేయనుంది.

## నిందితురాలకు రెండు కేసుల్లో 8 సంవత్సరాల జైలు శిక్ష,

### రూ.15 వేలు జరిమానా

### మైనర్ బాలిక కిడ్నాప్, లైంగిక వేధింపు కేసులో శిక్ష విధించిన జిల్లా న్యాయమూర్తి నీలిమ

*జగిత్యాల బ్యూరో,(ప్రభాతవార్త :*

మైనర్ బాలికను కిడ్నాప్,లైంగికంగా లోబరుచుకున్న రెండు వేరు వేరు కేసుల్లో మహిళకు ఒక కేసులో 5 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష,రూ.10 వేలు,మరొక కేసులో మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రూ.5 వేలు జరిమానా మంగళవారం జిల్లా న్యాయమూర్తి నీలిమ నిందితురాలుకు విధించారు.కోరుట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఒక కాలనీకి చెందిన మైనర్ బాలికను తన ఇంటి పక్కనే నివసిస్తున్న అస్మా అంజు అనే మహిళ మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి ఇంట్లో నుండి బయటకు తీసుకువెళ్లి అసభ్యకరమైన కార్యకలాపాలు చేసి లైంగికంగా లోబరుచుకుంది.ఇట్టి విషయం గురించి మైనర్ బాలిక తండ్రి పిర్యాదు మేరకు పోలీస్‌స్టేషన్‌లో నిందితురాలు అస్మా అంజుపై క్రైమ్ నెంబర్ 33/2021యు/ఎస్ 363 ఐపిసి అండ్ సెక్షన్ 11/ఐవి 12 ఆఫ్ పోక్సో యాక్ట్ క్రైమ్ నెంబర్ 42/2020/యు/ఎస్ 365 377 ఐపిసి సెక్షన్ 5 6 ఆప్ పోక్సో యాక్ట్ సెక్షన్లకింద కేసు నమోదు చేయడం జరిగింది.కేసును విచారించిన జిల్లా జడ్జి నీలిమ 8 సంవత్సరా జైలు శిక్ష,రూ.15 వేలు జరిమానా విధించారు.శిక్ష పడుతుందని గమనించిన నిందితురాలు తప్పించుకొని తిరుగుతున్నదని తెలుసుకున్న న్యాయమూర్తి నిందితురాలుపై వారెంట్ ఇష్యూ వేయగా మంగళవారం పోలీసులు నిందితురాలైన అస్మా అంజు పట్టుకొని జైలుకు తరలించడం జరిగింది.ఈ కేస్‌లో పిపిగా మల్లికార్జున్,ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్‌గా డిఎస్పీ రాజశేఖర్‌రాజు,ఎస్సైలు సతీష్,రాజ ప్రమీల,సిఎమ్ఎస్ ఎస్సై రాజునాయక్,కానిస్టేబుల్ కిరణ్‌కుమార్,రాజు,కోర్టు కానిస్టేబుల్ నీల నాయక్,నిందితురాలుకుశిక్ష పడడంలో గౌరవ కోర్టుకు సాక్షాదారాలు అందించడంలో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది.పై కేసులో నిందితులకు శిక్షపడడంలో కృషి చేసిన పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ అభినందించారు.

## వాహనాలను తనిఖీలు చేసిన సిఐ పులి వెంకట్

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

శంకరపట్నం మండల కేంద్రంలో కేశవపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై వెళ్తున్న నెంబర్ ప్లేట్ లేని వాహనాలను మంగళవారం హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్, స్థానిక ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి ల ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడు తూ... వాహనదారులు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్ లేని వాహనాలను నడవరాదని, హెల్మెట్ ధరించి సరైన పత్రాలను వెంట తీసుకోని ఉంచుకోని వాహనాలు నడపాలని, చిన్నపిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వకూడదని వాహనదారులను హెచ్చరించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను నడిపితే ఎవరినైనా ఉపేక్షించేది లేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## గుండెపోటుతో వ్యక్తి మృతి

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*

తంగళ్ళపల్లి మండలం మల్లాపూర్ గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. ఓ నిరుపేద గుండె ఆగిపోయింది. మల్లాపూర్ గ్రామానికి చెందిన రాగెల రాజేష్ (36) గుండెపోటుతో మరణించాడు. అతనికి భార్య, ఒక కొడుకు ఉన్నారు. అతనిది నిరుపేద కుటుంబం కావడంతో గత 10 సంవత్సరాలుగా గల్ఫ్‌బాట పట్టాడు. గత 6 నెలలుగా తన సొంత ఊరిలో ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ పెద్ద దిక్కు పోవడంతో కుటుంబం శోక సంద్రంలో మునిగిపోయారు.

## మైనర్ బాలికను వేధించిన పోక్సో కేసులో యువకుని అరెస్ట్

### - రిమాండ్‌కు తరలింపు

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*

తంగళ్ళపల్లి మండలంలో ఒక మైనర్ బాలికను వేధించాడని ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్న తంగళ్ళపల్లి ఎస్ఐ డి.సుధాకర్ మంగళవారం బాలికను వేధించిన ఇల్లంతకుంట మండలం సిరికొండ గ్రామానికి చెందిన ఎగుర్ల శ్రీనివాస్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి, పోక్సో చట్టం కింద రిమాండ్‌కు తరలించినట్లు సమాచారం. నేరానికి పాల్పడిన ఎగుర్ల శ్రీనివాస్‌పై గతంలో ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు నమోదు అయినట్లు తెలుస్తోంది. దీనిపై తంగళ్ళపల్లి ఎస్ఐని వివరణ కోరగా, నేరస్తుడు నేరానికి పాల్పడినట్లు, నేరస్తునిపై ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు కూడా ఉన్నాయని తెలిపారు. ఎవరైనా మహిళలను, బాలికలను వేధించినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## గంజాయి కేసులో మరో ఇద్దరు అరెస్ట్

### - మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

### - డీఎస్పీ ఉమామహేశ్వరరావు

*మెట్‌పల్లి, ప్రభాతవార్త:*

గంజాయి తరలించిన కేసులో మరో ఇద్దరిని పట్టుకొని అరెస్ట్ చేసినట్లు మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావు తెలిపారు. మెట్‌పల్లి పోలీస్ సర్కిల్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా ఈ నెల 6న మెట్‌పల్లి మండలం



మేడిపల్లిలో ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ వాహనాలు తనిఖీ చేస్తుండగా గంజాయి తరలిస్తున్న నలుగురిలో ఇద్దరు పట్టుబడ్డారని, మరో ఇద్దరు పారిపోయారు అని అన్నారు. పట్టుబడ్డ ఇద్దరితో పాటు వారికి గంజాయి విక్రయించిన నాందేడ్‌కు చెందిన మైనర్ బాలుడిని పట్టుకొని కరీంనగర్ జువెనైల్ కోర్టులో హాజరు పరిచామన్నారు. పారిపోయిన మరో ఇద్దరి కోసం సిఐ నిరంజన్‌రెడ్డి, ఎస్ఐలు చిరంజీవి, అనిల్‌లు ఇబ్రహీంపట్నం క్రాసింగ్ వద్ద మంగళవారం వాహనాల తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన కోరుట్ల పట్టణానికి చెందిన వియ్, ఉదయ్‌లను పట్టుకొని విచారించగా గంజాయి తరలించిన విషయాన్ని ఒప్పుకున్నారు. దీంతో వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సిఐ ఎస్ఐలను డిఎస్పి అభినందించారు.

## చెరువు మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలి

### - జువ్వాడి కృష్ణారావు

*ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:*

మండలంలోని డబ్బా గ్రామంలోని అమ్మక్కపేట చెరువు కట్ట గతంలో కొట్టుకొని పోగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు మంగళవారం స్థానికులతో కలిసి చెరువును సందర్శించారు. అనంతరం ఇరిగేషన్ శాఖ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వారం రోజుల్లోపు ఈ చెరువు మరమ్మతులు పూర్తి చేయాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లో ఈ ఖరీఫ్ పంటకు తప్పకుండా సాగునీరు ఈ చెరువు ద్వారా అందించాలని కృష్ణారావు అధికారులను కోరారు. ఈ మరమత్తు పనులకు గాను 11 లక్షల 35 వేల రూపాయలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని అధికారులు తెలిపారు. దీనికి స్పందించిన ఇరిగేషన్ శాఖ అధికారులు వారం రోజుల్లో తప్పకుండా టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు వేగంగా చేసి, వరమ్మతులు పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జెట్టి లింగం, ఎలేటి మహిపాల్‌రెడ్డి, వెంకటరెడ్డి, బూస రాజేశ్వర్, జాన శంకర్, మాజీ సర్పంచ్ గంగాధర్, బూక్య రాజేందర్, సైదు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## హుండీ లూటీ చేసిన దొంగ అరెస్ట్

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*


పెద్దపల్లిలోని ప్రముఖ ఆలయమైన అయ్యప్ప టెంపుల్‌లో గల ధర్మ హుండీని మే 28న రాత్రి సమయంలో పగలగొట్టి డబ్బు ఎత్తుకెళ్లిన దొంగను పెద్దపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. హుండీని దొంగిలించింది నెన్నల్ మండలం మైలారం గ్రామానికి చెందిన, ప్రస్తుతం పెద్దపల్లి తిలక్ నగర్‌లో నివాసముంటున్న కంపెల శ్రీనివాస్‌గా సిసి కెమెరాల ద్వారా గుర్తించి మంగళవారం పెద్దపల్లి బస్టాండ్ వద్ద పట్టుకున్నట్లు పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్ రావు తెలిపారు. నిందితుని వద్ద నుంచి 4370 రూపాయలను రికవరీ చేసినట్లు తెలిపారు. గతంలో కూడా ఇతనిపై పలు కేసులున్నాయని తెలిపారు. కాగా దొంగను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన పెద్దపల్లి ఎస్ఐలు లక్ష్మణ్ రావు, మల్లేశంలను, సిబ్బందిని పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ అభినందించారు.

## రోడ్లపై కేజీ వీల్స్‌తో ప్రయాణిస్తున్న ట్రాక్టర్లు

### - పాడవుతున్న రోడ్లు

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త.*

రోడ్లపై ట్రాక్టర్లు కేజీ వీల్స్‌తో ప్రయాణించడం వల్ల బిటి రోడ్లు దెబ్బ తింటున్నాయి. ఇల్లంతకుంట మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న రోడ్ల పరిస్థితి ఇలా ఉంది. మండలం నుంచి కరీంనగర్, సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాలకు వెళ్లే రోడ్లన్ని ఇలా తయారయ్యాయి. మండలంలో కేజీ వీల్స్‌తో



ఉన్న ట్రాక్టర్లు వ్యవసాయ పనులకు గాను పొలం దున్నిన అనంతరం వాటిని పైకి మార్చకుండా బిటి రోడ్లపై కొందరు అలాగే వెళ్తుంటారు. ఫలితంగా బిటి రోడ్లపై తారు తొలగిపోతూ లోతైన ఘాట్లు పడుతున్నాయి. ఈ విధంగా గాట్లు పడిన బిటి రోడ్లపై ద్విచక్ర వాహనాలు వెళ్తే... షేక్ అవుతుంటాయి. కోట్లు వెచ్చించి వేసిన రోడ్లను ఇలా ట్రాక్టర్ కేజీ వీల్స్‌తో ప్రయాణించి రోడ్లకు నష్టం చేయడం ఏంటని పలువురు మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్రామాల్లో ముఖ్యంగా ఈ కేజీ వీల్ ట్రాక్టర్లు రోడ్డుపై వెళ్తున్న చూసిన వారు అలా పోవద్దని ఎవరూ కూడా కేజీ వీల్ ట్రాక్టర్ వాహనాన్ని నడిపే డ్రైవర్‌కు చెప్పరు. మాకెందుకులే అని ప్రవర్తిస్తుంటారు. మండలంలోని కేజీ వీల్స్ ట్రాక్టర్లు నడిపే డ్రైవర్లకు ఈ విషయంపై కౌన్సెలింగ్ ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కేజీ వీల్స్ ట్రాక్టర్లు నడిపే డ్రైవర్లు రోడ్డు మనది అన్న భావన కలిగేలా ప్రవర్తించాలి.

## 6 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*

తంగళ్ళపల్లి మండలం పాపయ్యపల్లి గ్రామంలో అక్రమంగా పిడిఎస్ బియ్యం కలిగి ఉన్న ఆటో ఉందనే పక్కా సమాచారం మేరకు తంగళ్ళపల్లి ఎస్ఐ డి.సుధాకర్ సిబ్బందితో కలిసి గ్రామానికి వెళ్లి ఏపి 15వి 3368 నెంబర్ గల ప్యాసింజర్ ఆటోను తనిఖీ చేయగా, సుమారు 6 క్వింటాళ్ల బియ్యాన్ని లభ్యమైనట్లు తెలిపారు. బద్దెనపల్లి గ్రామానికి చెందిన ఆటో ఓనర్ మోతే విజయ్‌ను విచారించగా, అధిక లాభాల కోసం పిడిఎస్ బియ్యం దందా చేస్తున్నట్లు, సేకరించిన పిడిఎస్ బియ్యాన్ని చిన్నకోడూరు మండలం రామంచ గ్రామానికి చెందిన నరేస్ అనే వ్యక్తి అధిక లాభాల కోసం అమ్ముకుంటానని తెలిపారు. కాగా పట్టుకున్న ఆటోను, బియ్యాన్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆటో ఓనర్ నరేష్ విజయ్, అక్రమంగా పిడిఎస్ రైస్ కొంటున్న నరేష్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్న వారిలో ఎస్ఐ వెంట పోలీస్ కానిస్టేబుల్స్ సంపత్ కుమార్, రాంమోహన్ ఉన్నారు.



## ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకులు

కోరుట్ల, ప్రభాతవార్త

అఖిల భారత విద్యార్థి పరిషత్ కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో ఏబీవీపీ జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలను స్థానిక పాత మున్సిపల్



కార్యాలయం వద్ద ఏబీవీపీ జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల నగర కార్యదర్శి మాడవేని సునీల్ మాట్లాడుతూ కేవలం 5మందితో మొదలై జాతీయవాద భావాలతో విద్యార్థుల సమస్యలపైన నిరంతరం పోరాటం చేస్తూ ఈ రోజు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా ఆవిర్భవించిన అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ 76వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎస్ విభాగ్ క న్వీనర్ పవన్, సంజీవ్, మహాదేవ్, వికాస్, మణిదీప్, మనీష్, పవన్, దక్షిణామూర్తి, తిలక్, నితీష్‌కుమార్, రాకేష్, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికులందరికీ చేయూత పథకం ఇవ్వాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

తెలంగాణ జిల్లాల్లో గల బీడీ కార్మికులకు ఆంక్షలు లేకుండా బీడీ కార్మికులందరికీ చేయూత పథకం కింద రూ. 4వేలు ఇవ్వాలని తెలంగాణ



ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు చింత భూమేశ్వర్, కార్యరద్శి శివాజీలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్ పథకం 1995ప్రకారం క నీస పెన్షన్ రూ. 10వేలు ఇవ్వాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలన్నారు. బీడీ పరిశ్రమను జీఎస్టీ నుండి మినహాయించాలని, డిమాండ్ల సాధనకై రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు. ఈ నెల 11న జగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంగాధర్, కార్యదర్శి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

కోరుట్ల, ప్రభాతవార్త


రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పేరుతో ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు అమలు చేయలేదని వెంటనే ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి అమలు చేయాలని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని కోరుతూ బీజేపీ మండల ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చ మండల అధ్యక్షుడు విఠల్ రాజేందరరెడ్డి, జిల్లా కిసాన్ మోర్చ నాయకులు దారిశెట్టి గణేష్, కోరుట్ల మండలాధ్యక్షుడు పంచిరి విజయ్, కార్యదర్శి సంకు నరేందర్, మాజీ సర్పంచ్ గుగ్గిళ్ల తుక్కారాంగౌడ్, నాయకులు తుక్కారెడ్డి, గంగాధర్, జీవన్, గణేష్, నర్సయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి మంగళవారం ఉదయం పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా డెంగ్యూ, మలేరియా



వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంటి చుట్టు ఎలాంటి చెత్తచెదారం లేకుండా చూడాలని, దోమల గుడ్లు పెట్టి పెరుగుదలకు అనుకూలంగా ఉండే పూలకుండీలు, డ్రమ్ములు, పాతటైర్లు, కూలర్లు, కొబ్బరి చిప్పలు, మూతపెట్టని నీళ్ల కుండీలలో నిలువ నీరు ఉండకుండా చూసుకోవాలన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను, పాత సామాన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. దోమకాటు బారి నుండి తప్పించుకునేందుకు దోమతెరలు, నివారణ మందులను ఉపయోగించుకోవాలన్నారు. చేతులు, కాళ్లు పూర్తిగా ఉంచే పొడవాటి దుస్తులను మాత్రమే ధరించాలని, సాయంత్రం వేళలో కిటీకీలు, తలుపులు మూసి ఉంచాలన్నారు. నీటి నిల్వలు గల వాటిని ఖాళీ చేసి డ్రైడేను పాటించాలన్నారు. ప్రతి ఆదివారం ఉదయం 10గంటలకు 10నిమిషాలు పాల్గొని ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలను శుభ్రం చేసుకోవాలన్నారు.

## శ్రీసాయిబాబా ఆలయంలో భాస్కర్ పూజలు

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త

జాతీయ స్ఫూర్తి సేవారత్న అవార్డు లభించిన సందర్భంగా సాయిబాబా



ఆలయంలో తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్ తన మిత్రులతో కలిసి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జాతీయ అవార్డుతో నాపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎలిశెట్టి గంగారెడ్డి, పసుల కృష్ణప్రసాద్, ఇట్యాల రాజేందర్, దాసరి రమేష్, శనిగారపు రాజేష్, షాహెద్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శ

కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:

మండలంలోని నాగులపేట గ్రామానికి చెందిన కేతిరెడ్డి మోహన్‌రెడ్డి ఇటివల రోడ్డు ప్రమాదంలో మరణించగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అయన వెంట కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి, లింగం, నర్సా రెడ్డి, గంగనర్సయ్య, శేఖర్ రెడ్డి, స్వామి ,వెంకటి గంగాధర్‌లు ఉన్నారు.



# కోరుట్ల వార్త

## చెక్ డ్యాం పరిశీలించిన ఎమ్మెల్యే

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని మాదాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ చెక్



డ్యాంను అధికారులు, రైతులతో కలిసి పరిశీలించారు. చెక్ డ్యామ్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఇరిగేషన్ అదికారులను అదేశించారు. ఈ



కార్యక్రమంలో బిఅర్ఎస్ మండలాధ్యడు దారిశెట్టి రాజేష్, పీఎసీఎస్ చేర్మెన్ గడ్డం అదిరెడ్డి, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## మొక్కలు సంరక్షించే భాధ్యత ప్రతి ఓక్కరిది

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామంలో మన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో వోదెల రామకృష్ణ మొక్కలు నాటారు. మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని మొక్కలను సంరక్షించే భాధ్యత ప్రతి ఒక్కరిదని చెట్లలను నరికివేయవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నీరజ గ్రామ ప్రత్యేక అధికారి నరేషం, ఎపీఓ మమత, టీ.ఎ స్రవంతి, కార్యదర్శి అనూష, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రవీణ్, మహిళ సంఘ సభ్యులు అంగన్‌వాడి టీచర్లు, ఆశా వర్కర్లు ఉపాధి హామి సిబ్బంది పాల్గొన్నారు.

## భారతి హై స్కూల్ మన మహోత్సవం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని పైడిమడుగు గ్రామంలో శ్రీచైతన్య భారతి హై స్కూల్ మన మహోత్సవం కార్యక్రమంలో నిర్వహించారు. డిఈఓ అదేశాల మేరకు పాఠశాల అవరణలో ఉఫాధ్యాయులు విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మ్యాకల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



# సైబర్ మోసగాళ్ల చేతిలో నష్టపోయిన మహిళ

## వర్క్ ఫ్రం హోమ్ జాబ్ పేరుతో మోసం

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*

రోజురోజుకు సైబర్ మోసాలు పెరుగుతూనే ఉన్నాయి. పోలీస్‌శాఖ,ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలంటూ ఎంత అవగాహన కల్పించినా ఏదో ఒకచోట ప్రజల సైబర్ మోసాల బారిన పడుతూనే ఉన్నారు.ఇలాంటి సంఘటనే గొల్లపల్లి మండలంలో జరిగింది.ఆలస్యంగా తెలిసిన వివరాల ప్రకారం మండలంలో గత కొద్ది రోజుల క్రితం ఓ మహిళ సైబర్ మోసగాడి వలలో పడి లక్ష రూపాయలు పోగొట్టుకుంది.ఇందుకు సంబంధించి వివరాలు మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళకు టెలిగ్రామ్‌లో వర్క్ ఫ్రం హోం జాబ్ పేరుతో మెస్సేజ్ రాగా రిప్లై ఇచ్చిన ఆవిడకు మూడు వేల రూపాయలు డిపాజిట్ చేస్తే రెండింతలు ఇస్తామనడంతో ఆశపడి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు వస్తాయని సైబర్ మోసగాడు నమ్మించాడు.ఆ మాటలు నమ్మిన ఆవిడ మొదటగా మూడు వేల రూపాయలు పెట్టుబడి పెట్టగా రెండితలు వచ్చాయి.నమ్మకంతో తరువాత పదివేలు,ఇరవై వేలు ఇలా లక్ష వరకు పెట్టడంతో రెండింతలు వచ్చాయి కాగా లక్షపెడితే లక్షా ఎనభైవేలు వస్తాయని సైబర్ మోసగాడు తెలుపడంతో లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టగా డబ్బులు రాక పోవడంతో అనుమానం వచ్చి ఫోన్‌చేయగా ఫోన్ స్విచ్చాఫ్ రావడంతో మోసపోయానని గుర్తించి పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేసింది.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ప్రజలు అత్యాశలకు ఉచితాలకు ఆశపడకుండా ఉండాలని తెలియని నంబర్ల నుంచి మేసేజ్‌లు కాల్స్ వచ్చినప్పుడు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు.గుర్తు తెలియని ఇంటర్నేషనల్ కాల్స్ లిఫ్ట్ చేయవద్దని చెబుతున్నారు.కొందరు కేటుగాళ్లు విదేశీ కోడ్ నంబర్ల ద్వారా మోసాలకు పాల్పడుతున్నారని అలాంటి కాల్స్ పట్ల అలర్ట్‌గా ఉండాలని అంటున్నారు.మేసేజ్‌లు స్పామ్ కాల్స్ వస్తే వెంటనే బ్లాక్ చేయాలని సూచిస్తున్నారు.అత్యాశకు పోయి డబ్బులు పోగొట్టుకోవడం కన్నా అప్రమత్తంగా ఉండడం ముఖ్యమని చెబుతున్నారు.అవసరమైతే అలాంటి కాల్స్,మేసేజ్‌లపై సైబర్ క్రైం పోలీసులకు పిర్యాదు చేయాలని సూచిస్తున్నారు.

# నాన్న మమ్మల్ని వదిలి పోయావా...

## ఇంటి పెద్దను కోల్పోయి ఆనాధాలుగా భార్య,పిల్లలు

## దాతలు ఆర్థిక సహకారం అందించాలని వేడుకోలు

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*

నాన్నా మమ్మల్ని వదిలి పోయావా అంటూ ఊహ తెలియని వయస్సులో తండ్రి చనిపోవడంతో భార్య,పిల్లల రోధిస్తున్నారు.విధి ఆడిన వింత నాటకంలో ఓ నిరుపేద కుటుంబం ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి శోకసంద్రంలో మునిగిపోయింది.రెక్కాడితే గాని డొక్కాడని ఆ కుటుంబ పెద్దను చిన్నపాటి గాయం పొట్టనపెట్టుకుంది.వెంకటేష్ ఆకస్మాత్తుగా చనిపోవడంతో కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఇల్లాలు,పిల్లలు కన్నీటి పర్యంతం అవుతున్న సంఘటన జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం అగ్గిమల్ల గ్రామానికి చెందిన తడవేని వెంకటేష్(27) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.ఆయనకు భార్య నవ్య ఇద్దరు కుమార్తెలు అనన్య(2),హిమశ్రీ తొమ్మిది నెలలు కూలీ పనులు చేసుకుంటూ భార్య,పిల్లలతో ఆనందంగా గడుపుతున్న సమయంలో కాలికి అయిన చిన్న గాయం రూపంలో విధి చిన్న చూపు చూసింది.గాయానికి చికిత్స చేసుకుంటుండగానే ఆకస్మాత్తుగా వెంకటేష్ చనిపోవడంతో కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది.చిన్న చూపు చూసింది.గాయానికి చికిత్స చేసుకుంటుండగానే ఆకస్మాత్తుగా వెంకటేష్ చనిపోవడంతో కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది.చిన్న వయస్సులో వెంకటేష్ చనిపోవడంతో అమ్మ నవ్య రోధనలతో ఊహ తెలియని పిల్లలు ఏమి జరుగుతుందో తెలియక నాన్న కనిపించక పిల్లలు నాన్న,నాన్న అంటుంటే దేవుడు చిన్న పిల్లలక అన్యాయం చేసి తండ్రిని తీసుకుపోయాడంటూ గ్రామస్తులు కన్నీటి పర్యంతమవుతున్నారు.ఎవరైనా మనసున్న మారాజులు సాయం చేసి తమ కుటుంబానికి ఆర్థిక సహకారం అందించి ఆదుకోవాలని దాతలను భార్య నవ్య వేడుకుంటుంది.సాయం చేసే మనసున్న దాతలు నేరుగా కానీ గూగుల్/ఫోన్‌పే నెంబర్ 9347976945కు తోచిన సహాయం అందించాలని స్థానికులు కూడా విజ్ఞప్తి చేస్తున్నారు.



# ఆపదలో ఉన్నవారికి అండగా...

## ఆర్థిక సహకారం అందిస్తున్న రాఘవపట్నం,గంగదేవిపల్లి గ్రామస్తులు

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*

ఆపదలో ఉన్నవారికి అండగా మేమున్నామంటూ ముందుకు వస్తున్నారు రాఘవపట్నం,గంగదేవిపల్లి గ్రామ ప్రజలు,ఇటీవల రాఘవపట్నం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ దుమల్ల గంగయ్య ఆకస్మాత్తుగా మరణించగా వారికి ఆర్థిక పరిస్థితి వివరిస్తూ సహకారం అందించాలని మాజీ వార్డు సభ్యులు చిటాల శ్రీకాంత్ వాట్సప్‌లో పోస్ట్ చేయగా స్పందించిన గ్రామస్తులు 43 వేల రూపాయలు జమచేసి గంగయ్య కుటుంబ సభ్యులకు గ్రామస్తులు,దాతలు అందజేశారు.ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ రెండు గ్రామాల ప్రజలు ఆపదలో ఉన్న కుటుంబాలకు ఎల్లప్పుడు చేయూత నందిస్తున్నారని వారి సహకారం మరువలేనిదని అన్నారు.మానవ సేవ మాదవ సేవ అన్న నానుడిని మా గ్రామ ప్రజలు నిజం చేస్తున్నారని ఆర్థిక సహకారం అందించాలని వాట్సాప్‌లో పోస్ట్ చేయగానే స్పందించి ఆర్థిక సహకారం అందించిన దాతలకు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు,కుటుంబ సభ్యులు కృతజ్ఞతులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాగం శంకరయ్య,మాజీ ఎంటిపిసి బుర్ర రాజేందర్,మాజీ ఉపసర్పంచ్ ఒడ్నాల ఆంజనేయులు గ్రామస్తులు,దాతలు పాల్గొన్నారు.



# రిటైర్డ్ ఫిజిక్స్ ఉపన్యాసకులు మృతి

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణానికి చెందిన రిటైర్డ్ భౌతిక శాస్త్ర (ఫిజిక్స్) ఉపన్యాసకులు రాజమౌళి(65) సోమవారం మృతి చెందారు.గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన ప్రముఖ ఉపన్యాసకుల్లో రాజమౌళి ఒకరు.ఆయన పలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసి స్వచ్ఛంద పదవి విరమణ తీసుకొని జగిత్యాల పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో శాంతి జూనియర్ కళాశాలను స్థాపించి వేలాది మంది విద్యార్థుల ఉన్నత విద్యకు బాటలు వేశారు.ఆయన ఆకస్మిక మృతి పట్ల పట్టణానికి చెందిన పలువురు ఉపన్యాసకులు,విద్యార్థి సంఘాల నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు సంతాపం వెలుబుచ్చారు.కాగా రిటైర్డ్ లెక్చరర్ రాజమౌళి ఆకస్మిక మరణం పట్ల జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేసి గణేష్‌నగర్ ప్రాంతంలో ఉంటున్న వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,రాజమౌళి పార్థివ దేహం వద్ద ఎమ్మెల్యే నివాళులర్పించారు.ఎమ్మెల్యే సంజయ్ వెంట స్థానిక మీడియా ప్రతినిధి టివి సూర్యం తదితరులు ఉన్నారు.అటు పూర్వ విద్యార్థులు, ప్రిన్సిపల్ సాయి మధుకర్,బిజెపి నాయకులు వీరబత్తిని అనిల్‌కుమార్,ఎస్ఎం రాజగోపాల్‌శర్మ,అంకం వెంకటరమణ,నక్క వేణుమాధవ్,బద్రి వెంకటేశ్వర్‌తోపాటు పలువురు విద్యార్థులు సంతాపం వెలిబుచ్చారు.



# జగిత్యాల వార్త

# శ్రీచైతన్యలో విద్యార్థుల కౌన్సిల్ ఎలక్షన్స్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణంలోని అంగడి బజార్ ఏరియాలో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో వివిధ భాగాల్లో విద్యార్థుల కౌన్సిల్ ఎలక్షన్స్ నిర్వహించారు.ఈ ఎన్నికల పోటీలో హెడ్ బాయ్,హెడ్ గర్ల్స్ సిసిఎ,స్పోర్ట్స్,హౌస్



కెప్టెన్స్,తదితర విభాగాలకు ఎన్నికలు జరిపించారు.ఈ ఎన్నికల విద్యార్థులందరూ ఎంతో ఉత్సాహంతో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సరిత విలియన్స్ మాట్లాడుతూ భవిష్యత్తులో తమ ఓటు హక్కు గురించి ఓటు వినియోగం రాజకీయ విలువల గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సరిత విలియమ్స్,సిబ్యాచ్ ఇంచార్జ్ మహేంధర్,కో కలిక్యూలర్ ఆక్టివిటి ఇంచార్జ్ పుష్పలత,ఉపాధ్యాయులు ఎన్నికల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ జానపద రచయిత గాయకుడు మురళీ మధుకు ఘన సన్మానం

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

తెగిపడ్డ నింగి చుక్కలం అనే పాటతో జాతీయస్థాయిలో గుర్తింపు



తెచ్చుకున్న కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రముఖ జానపద రచయిత గాయకుడు మురళీ మధు మంగళవారం జగిత్యాలకు విచ్చేసిన సందర్భంగా కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మురళీ మధు మాట్లాడుతూ తెలంగాణ జానపదాన్ని జాతీయ స్థాయిలో తీసుకెళ్లడానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కళాభిమానులు,కళాపోషకులు,ఎంతో ప్రోత్సాహం అందించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారుడు కొమురవెల్లి లక్ష్మినారాయణ,రవిచంద్ర,ఎవిఎల్ఎన్ చారి,కొమురవెల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను తిరిగి అప్పగించిన పోలీసులు

*ధర్మపురి,ప్రభాతవార్త :*

గత ఆరు నెలల క్రితం ఒక వ్యక్తి తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకోగా,పోలీసులు అట్టి ఫోన్ ఆచూకీ తెలుసుకొని తిరిగి పోగొట్టుకున్న వ్యక్తికి అప్పగించారు.వివరాలు ఇలా ఉన్నాయి.ధర్మపురి మండలం రాజారాం గ్రామానికి చెందిన బీస శ్రావణ్ తన సెల్‌పోన్‌ను పోగొట్టుకున్నాడు.ఈ విషయమై పోలీసులకు పిర్యాదు చేశాడు.సాంకేతిక పరిజ్ఞానంతో పోయిన సెల్‌ఫోన్ ఆచూకీ తెలుసుకొని దానిని స్థానిక సిఐ రాం నర్సింహారెడ్డి మంగళవారం శ్రావణ్‌కు అందజేశారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

**- అధికారులు అవసరనమైన చర్యలు చేపట్టాలి**

**- కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి**

మెట్‌పల్లి అర్భన్, ప్రభాతవార్త:

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు కోరారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వానాకాలంల మలేరియా, ఫైలేరియా, అతిసారా, మెదడు వాపు, డెంగీ, చికెన్ గున్యా, టైఫాయిడ్, డయేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధులను అరికట్టవచ్చున్నారు. వర్షపు నీరు నిల్వ ఉన్న చోట ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. ఎక్కువ నీటి నిల్వలు ఉన్న ప్రాంతాలలో మలేరియా వ్యాధిని వ్యాప్తి చెందించే దోమలు పెరుగుతాయన్నారు. మురుగు కాల్వలను శుభ్రపర్చాలని, ప్లాస్టిక్‌ను నిరోధించాలని, బ్లీచింగ్, ఫాగింగ్ చేపట్టాలని చెప్పారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలన్నారు. శుభ్రమైన ఆహారాన్ని తినాలని, ఆకుకూరలు, కూరగాయలు వండే ముందు శుభ్రంగా కడగాలని, ఉడికించిన ఆహారాన్ని తీసుకోవాలని వివరించారు. ఎక్కువగా వ్యాధులు ప్రభలే ప్రాంతాలను గుర్తించి వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు




సమన్వయంతో పనిచేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిసర ప్రాంతాలలో నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని లేదంటే నీటిలో దోమలు వృద్ధి చెందే ప్రమాదం ఉందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతత పాటించాలని సూచించారు. నీటి ద్వారా వచ్చే వ్యాధులను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు అధికంగా వచ్చే ప్రమాదం ఉన్నందున రద్దీగా ఉండే ప్రదేశాలకు వెళ్ళొద్దన్నారు. దోమలు దరి చేరకుండా దోమ నిరోధకాలు, దోమ తెరలు వాడాలని తెలిపారు. చిన్నపాటి జ్వరం వచ్చిన ఆసుపత్రికి వెళ్ళి వైద్యులను సంప్రదించాలని కోరారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అధికారులు ఆ దిశగా పనిచేయాలని కోరారు.

# ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన శిక్షణ శిబిరం ముగింపు

మెట్‌పల్లి అర్భన్, ప్రభాతవార్త:

పట్టణంలోని ఎస్సారెస్పీ క్యాంపు కార్యాలయంలో ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద ఐక్యూ మైండ్ వారి శిక్షణ కేంద్రం వారి ఆధ్వర్యంలో దాదాపు 750 మంది విశ్వకర్మ కులవృత్తుల వారు శిక్షణ ఐదు రోజుల పాటు పొందారు. ఈ ముగింపు శిక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం నుండి శిక్షణ పొందిన విశ్మకర్మలకు శిక్షణ సర్టిఫికెట్లు అందజేశారు. ఐక్యూ మైండ్ సీఈఓ మహమ్మద్ యాసిన్ బిస్మిల్లా ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కౌన్సిలర్ చెట్లపల్లి మీనా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, విశ్మకర్మ సంఘం అధ్యక్షులు పులిమామిడి చంద్రయ్య, బిజెపి పార్లమెంటరీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, ముఖ్యఅతిథిగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కుల వృత్తుల వారికి ఇటువంటి శిక్షణ కార్యక్రమం ద్వారా ఉపాధి లభిస్తుందని ఇది కులవృత్తులకు వారికి ఎంతో లబ్ధి చేకూరుతుందని అన్నారు. బిజెపి కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపెల్లి సుఖేందర్ గౌడ్ మాట్లాడుతూ ఎంపీ అరవింద్ రావాల్సిన ఈ కార్యక్రమానికి అనువర్యా కారణాల వలన రాలేకపోయారని వారి సందేశం పంపారని అదే విధంగా ప్రధానమంత్రి కులవృత్తులకు ప్రోత్సాకరమైన ఉచిత శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని తద్వారా శిక్షణ పొందిన వారికి ప్రభుత్వ పరంగా మరియు బ్యాంకుల ద్వారా లోన్ సౌకర్యం సొంతగా కులవృత్తులకు ఉపాధి చేసుకోవడం జరుగుతుందని అలాగే ఇప్పుడు 750 మంది శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేయడం జరిగిందని వీరికి అన్ని విధాల కేంద్ర ప్రభుత్వం సహాయనిధి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యుమైండ్ సీఈవో మహమ్మద్ యానిస్ బిస్మిల్లా, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, బిజెపి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్, మనుమయ సంగ అధ్యక్షులు పులిమామిడి చంద్రయ్య, చింతల రాజేశ్వర్ మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, అల్లూరి మహేందర్, జెట్టి లక్ష్మణ్, వెంకట్ పలువురు పాల్గొన్నారు.




# సిరిపూర్‌లో ఘనంగా సీత్లా భవాని పండుగ వేడుకలు..

మల్లాపూర్, ప్రభాతవార్త:

బంజారా గిరిజనులు ఎంతో పవిత్రంగా పూజించుకునే సీతల భవాని దాటుడు పండుగను మంగలవారం రోజున జరుపుకొని బంజర జాతీ యొక్క ఐక్యతను చాటారని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం టీజియుయస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని పూజించడం ప్రేమించడం గిరిజనుల ప్రత్యేకత అని గిరిజనులు కట్టుబొట్టు వేషదరణ ఆచార వ్యవహారాలు సంస్కృతి సాంప్రదాయాలు అతి పవిత్రమైనది అన్నారు. అదే విధంగా పండుగల సందర్భంగా పశువులను అలంకరించడం గిరిజన జాతి పూర్వీకుల నుండి ఆనవైతిగా వస్తుందన్నారు. ఏడుగురు అమ్మవారు కాళికామాత, తులజాభవాని, మేరమ్మయాడి, (జగదాంబ మాత) సీతామ్మ మాత, మంత్రాల్ మాత, హింగజ్ మాత, ధ్వల్ అంగల్ యాడీలకు కొలువు దిర్చి, ప్రజలు పంట పైర్లు పశుసంపద ఆరోగ్యంగా ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆషాడం మాసం శుక్లపక్షం మొదటి లేదా రెండో మంగళవారం గిరిజన జాతి శోభ ఉట్టిపడేలా శిథిల భవాని పండుగను జరుపుకోవడం ఆనవైతిగా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బూక్య గోవింద్ నాయక్, మాఈ ఎంపీటీసీలు కోరుట్ల రాములు, పెంటపర్తి అశోక్, నునవాత్ రాజు, నునవాత్ గోవింద్ నాయక్, సభవత్ గంగా, చంద్, నునవాత్, విఠల్, బాధవత్, సుధాకర్, సభవత్ మల్లేష్, బనవత్ శ్రీనివాస్, బూక్య తిరుపతి, నల్ల బాపురెడ్డి, బద్దం శేఖర్, ధర్మరాజ్ తదితరులు పాల్గొన్నారు



# ట్రస్ట్ ఆధ్వర్యంలో బుక్స్ పంపిణీ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

మండలంలోని గోధూర్ గ్రామంలో 41 మంది ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఉచితంగా లాంగ్ నోట్ బుక్స్, షార్ట్ నోట్ బుక్స్, స్టేషనరీ సంవత్సరానికి సరిపడా వస్తువులను ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ వారు విద్యార్థులకు అందించారు. ఇప్పటివరకు వారి ఆధ్వర్యంలో 1116 విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు సురిగి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, రాంప్రసాద్, సంజీవ్, సచిన్, సన్నీ, బంటి, చింటు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## మెట్‌పల్లి వార్త



**ఇబ్రహీంపట్నం, మల్లాపూర్**

# లింగాపూర్‌లో వనమహోత్సవం

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

మండలంలోని బండాలింగాపూర్ గ్రామంలో వనమహోత్సవం



కార్యక్రమంలో భాగంగా మంగళవారం సుమారు 1000 ఈత మొక్కలు ఉపాధి కూలీలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ఎంపీడీఓ రామకృష్ణ, ఎంపీవో మహేశ్వర్‌రెడ్డి, ఎఫ్ఆర్ఓ షౌకత్ అలీ, ఉపాధి హామీ అధికారులు ఫారెస్ట్ అధికారులు, పంచాయతి కార్యదర్శి, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# అథ్లెట్ హర్షవర్ధన్‌కు ఎస్ఐ కిరణ్‌కుమార్ చేతుల మీదుగా సన్మానం

మల్లాపూర్, ప్రభాతవార్త:

మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన గణపతి హర్షవర్దన్ రాజు ఇటీవలే అండర్ 12 రన్నింగ్ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో రాణించి ప్రశంత పత్రం స్వీకరించిన సందర్భంగా మల్లాపూర్ ఎస్ఐ పబ్బ



కిరణ్‌కుమార్ శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ శ్రేణిలో రాణించి గ్రామానికి తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని నేటి విద్యార్థులు అందరూ హర్షవర్ధన్ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హర్షవర్ధన్‌రాజు తండ్రి రాష్ట్ర స్థాయిల యువ పురస్కార్ అవార్డు గ్రహీత విష్ణువర్ధన్‌రాజు పాల్గొన్నారు.




## ఘనంగా 76 జాతీయ విద్యార్థి దినోత్సవం

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపి రాజన్న సిరిసిల్ల శాఖ అధ్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా ఏబీవీపి జెండాను జిల్లా కన్వీనర్ నాగరాజు అవిష్కరించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జూలై 1949 నాటి నుండి విద్యార్థులకు జాతీయ భావాలు నేర్పుతూ జాతీయ పున:నిర్మాణం కోసం పరితపిస్తే ఏకైక సంఘం ఏబీవీపి నేషనల్ పస్ట్ సెల్ఫ్ నెక్స్ట్ అనే స్లోటన్‌తో ముందుకు వెళ్తూ ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తూ విద్యార్థులలో నైపుణ్యం పెంచడానికి కార్యక్రమాలు ముందుకు తీసుకోస్తున్న ఏకైక సంస్థ విద్యార్థి పరిషత్ అన్నారు. తెలంగాణ ప్రాంతంలో 42 మంది విద్యార్థి పరిషత్ కార్యకర్తలు అమరులైనారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, శ్రీనివాస్, మధు, ధనుష్, గౌతమ్, అభి, వికాస్, తదితరులు పాల్గొన్నారు.



## వర్కర్స్ డిమాండ్స్ డే విజయవంతం చేయాలి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానలకు నిరసనగా నిర్వహించే ధర్నా ర్యాలీలలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎల్లారెడ్డి మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానలకు నిరసనగా,సమస్యల పరిష్కరం కోసం పట్టణ కేంద్రంలో నిర్వహించే ర్యాలీ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని డిమాండ్ చేశారు. జూలై 10 ఆల్ ఇండియ వర్కర్స్ డిమాండ్ డే ను నిరసన -ధర్నా కార్యక్రమాలు చేట్టడడం జరుగుతుందని తెలిపారు. అంబేద్కర్ చౌక్ నుండి ఆర్డీవో ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి అధికారులకు వినతి పత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడం రమణ, రాజశేఖర్, గణేష్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.




# గ్రామంలో డ్రైనేజీలు లేక రోడ్డుపైకే మురికి నీరు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త.**

ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్‌పేట గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ లేక ఇళ్లలోని మురికి నీరు రోడ్డుపైకి వచ్చి చేరడంతో బాటసారులకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అనంతారం నుంచి రహీంఖాన్‌పేట ప్రైమరీ స్కూల్ వరకు ఆర్అండ్‌బి వారు 10 సంవత్సరాల క్రితం రోడ్డు నిర్మించి, పక్కన డ్రైనేజీ వేసి, అసంపూర్తిగా వదిలి పెట్టారు. దాంతో ఆ డ్రైనేజీలో ఉన్న నీరంతా గ్రామ బస్టాండ్ నుంచి సిరిసిల్లకు వెళ్లే ప్రధాన రోడ్డుపైకి డ్రైనేజీ నీరంతా చేరడంతో వాహనదారులు, బాటసారులు ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుంది. మురికి నీటిలో నడవటం, వాహనాలు వెళ్తే పక్కన ఉన్న బాలసారులపై నీరు చిత్తడం వంటివి జరుగుతున్నవి. గ్రామంలో మిగతా వీధులలో కూడా డ్రైనేజీ వ్యవస్థ లేదు. గ్రామంలో 496 ఇండ్ల సంఖ్య ఉంది. ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంతను నిర్మించుకున్నారు. ఇంకుడు గుంతకు 4000కు పైగా నిధులు వచ్చాయని గ్రామస్తులు తెలిపారు. ఈ ఆధునిక కాలంలో కూడా రహీంఖాన్‌పేట గ్రామంలోని వీధులలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం శోచనీయమైనదని ప్రజలు అంటున్నారు. అంతేగాకుండా ఈ గ్రామం హమ్లెట్ గ్రామమైన ఎర్రనర్సుపల్లెలో కూడా డ్రైనేజీ వ్యవస్థ లేదు. ఇప్పటికైనా గ్రామంలో అన్ని వీధులలో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

**నిధులు రాకపోవడంతో డ్రైనేజీలు నిర్మించలేదు...**

గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి అనంతారం వెళ్లే ప్రధాన రోడ్డు ఆర్అండ్‌బి వారు నిర్మించారని గ్రామ తాజా మాజీ సర్పంచ్ పరశు రాములు తెలిపారు. ఆ రోడ్డు పక్కన డ్రైనేజీ నిర్మించి మధ్యలో వదిలి పెట్టారని ఆయన తెలిపారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి సిరిసిల్ల వెళ్లే ప్రధాన రోడ్డు సిసి రోడ్డును కూడా ఆర్ అండ్ బి వారు నిర్మించారని, కానీ డ్రైనేజీని నిర్మించకుండా వదిలి పెట్టారని తెలిపారు. దాంతో అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీతో నీరు రోడ్డుపైకి వస్తుందని ఆయన పేర్కొన్నారు. అంతేగాకుండా అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి వల్లంపట్ల వెళ్లే బిటి రోడ్డు పక్కన కూడా డ్రైనేజీ లేదని ఆయన తెలిపారు. దీని కోసం గాను నిధులు కేటా యించాలని పలుసారుల ఆర్జీలు పెట్టుకున్న ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదని అన్నారు. గ్రామంలో డ్రైనేజీ లేకపోవడం వల్ల ఇంటికొక ఇంకుడు గుంత ఉందని పేర్కొన్నారు. ముున్ముందు కాలంలోనైనా గ్రామంలో డ్రైనేజీ నిర్మాణాల కోసం నిధులు కేటాయించాలని ఆయన ప్రభుత్వ అధికారులను కోరారు.





## ఘనంగా తెలంగాణ తొలి సమాజ కవి సిద్ధప్ప వరకవి 121వ జయంతి వేడుకలు

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

తెలంగాణ తొలి సమాజ కవి సిద్ధప్ప వరకవి 121వ జయంతి వేడుకలను కుమ్మరి శాలివాహన మండల కమిటీ ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై సిద్దప్ప వరకవి విగ్రహాన్ని ఏర్పాటు చేసి, అధికారికంగా జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి శాలివాహన మండల అధ్యక్షులు సిలివేరి స్వామి, ఉపాధ్యక్షులు ఎదునూరి రాములు, క్యాషియర్ దరిపల్లి వెంకటేష్, ప్రధాన సలహాదారులు ఎదునూరి మల్లయ్య, ఆవునూరు ఎల్లయ్య, ఇల్లందుల వెంకట్, ఎదునూరి రామ చంద్రం, పట్టణ అధ్యక్షులు ఏదునూరి అంజయ్య, ఉపాధ్యక్షులు దరిపల్లి శంకర్, యువజన సంఘం అధ్యక్షులు ఎదునూరి భాను చందర్, ఉపాధ్యక్షులు ఎదునూరి గోపి, ఐలాపురం మహేష్, శంకరయ్య, రాములు, మల్లయ్య, స్వామి, లక్ష్మిపతి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 12న చలో కలెక్టరేట్ విజయవంతం చేయలి

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజనీకాంత్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని నిర్వహించబోయే చలో కలెక్టరేట్ విజయవంతం చేయలని రాష్ట్ర ఉపాధ్యాక్షడు శనిగరపు రజనీకాంత్ అన్నారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో రజనీకాంత్




మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ పీజులు ,రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యారంగం సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ నెల 12న జరిగే చలో కలెక్టరేట్ విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రశాంత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రైతు భరోసా అందించాలి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త.**

ఖరీఫ్ సీజన్ ఆరంభమైన రైతాంగానికి రైతు భరోసా అందించడం లేదని



ఇల్లంతకుంట మండల బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ బుర్ర సూర్య గౌడ్ ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు సకాలంలో పెట్టుబడి సహాయం అందించి, రైతులను ఆదుకుందని ఆయన అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పేరుతో రైతులను నట్టేట ముంచుతూ రైతులను ఆందోళనకు గురి చేస్తుందని అన్నారు. వెంటనే రైతాంగానికి రైతు భరోసా అందించి, రైతులను ఆదుకోవాలని సూర్య గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఇల్లంతకుంట పట్టణ అధ్యక్షుడు కూనబోయిన రఘు జి, కిషన్, సీనియర్ నాయకులు కేశవేణి శ్రీనివాస్, దమ్మని మధు తదితరులున్నారు.

## దోమల నివారణ కొరకు ఫాగింగ్

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త.**

దోమల నివారణ కోసం గాను... వ్యాధులు ప్రబలగకుండా ఉండేందుకు గాను ఇల్లంతకుంట మండల కేంద్రంలో పలు వీధులలో గ్రామ పంచాయతీ సిబ్బంది మంగళవారం సాయంత్రం ఫాగింగ్ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు గాను డ్రైనేజీల పక్కన ఉన్న చెత్తా చెదారాన్ని, పెరిగిన గడ్డిని సఫాయి కార్మికులు తొలగించడంలో నిమగ్నమై ఉన్నారు. ఆశా వర్కర్లు ప్రతి రోజూ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఎవరికైనా జ్వరాలు ఉన్నాయా... అని ప్రశ్నిస్తూ వివరాలు సేకరిస్తున్నారు. అంతేగాకుండా మంగళవారం, శుక్రవారం రోజులలో డ్రైడే పాటిస్తున్నారు. గుంతలలో నీరు నిల్వకుండా జిపి సిబ్బంది తగు చర్యలు తీసుకుంటున్నామని జిపి సెక్రటరీ వరుణ్ తెలిపారు.





# త్వరలోనే డబుల్ బెడ్‌రూం ఇండ్లకు మౌలిక సదుపాయాలు కల్పన

## జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీ నూకపల్లి డబుల్‌బెడ్‌రూం ఇండ్ల మౌలిక సదుపాయాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 32 కోట్లు మంజూరు చేయగా డబుల్ బెడ్‌రూం ఇండ్ల పనులను,డ్రైనేజీలు,ట్రాన్స్ ఫార్మర్‌లు,సెప్టిక్ ట్యాంక్,వివిధ అభివృద్ధి పనులను అధికారులు,ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,ఈఈలు రహమాన్,శేఖర్‌రెడ్డి,డిఈలు రాజేశ్వర్,మిలింద్,జలేందర్,ఏఈలు కౌన్సిలర్‌లు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ 2008 కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ కాలనీగా ఏర్పడి గతంలో నిర్లక్ష్యానికి గురైంది.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత గత ప్రభుత్వం మంజూరు చేసిన డబుల్ బెడ్‌రూం ఇండ్లకు 2018లో మేలో వెక్టర్ కంపెనీ 4000 ఇండ్లకు టెండర్ వేసి ప్రాజెక్టును వదిలివెళ్లి పోయారని అన్నారు.2020 వరకు ఈ ప్రాజెక్టు అభివృద్ధి ముందుకు కదల్లేదు.తనకు దగ్గరి వ్యక్తి కంపెనీ గౌరి శంకర్ ఇన్ఫ్రాను తీసుకురావడం జరిగిందని అన్నారు.గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనికి ఒక హెడ్ ఆఫ్ అకౌంట్ కూడా లేదని,డబుల్ బెడ్‌రూం ఇండ్లకు నీళ్ల సౌకర్యం కోసం 10 కోట్ల వరకు పనులు పూర్తి చేయడం జరిగింది.కానీ బిల్లులు రాని పరిస్థితి ఉందని,గత ప్రభుత్వంలో 40 కోట్ల వరకు బిల్లులు రాక పెండింగ్ ఉన్న దుస్తితని,నేడు మున్సిపల్‌లో 5 లక్షల పనులకు సైతం కాంట్రాక్టర్‌లు వచ్చే పరిస్తితి లేదు కారణం బిల్లు బకాయిలు అలాంటిది 40 కోట్ల పెండింగ్ అంటే ఆలోచన చేయాలని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలువగా డబుల్‌బెడ్‌రూం ఇండ్ల అభివృద్ధికి నిధులు మంజూరు హామీ ఇచ్చారని కలిసి పనిచేద్దామని ఆహ్వానించారని అన్నారు.సిఎం రేవంత్‌రెడ్డి,మంత్రి పొంగులేటి చొరవతో 32 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని వారికి ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.అంతర్గాంలో 80 లక్షలతో డబుల్‌బెడ్‌రూంలు ప్రారంభం చేస్తామని అన్నారు.ఈ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు పథకంలో కూడా పేదలకు మంజూరు చేస్తామని అన్నారు.దసరా నాటికి 2000 వేల ఇండ్లను లబ్దిదారులకు అందజేసే లక్ష్యంలో పనులు జరుగుతున్నాయని అన్నారు.4500 ఇండ్లలో ఇంకా 800 ఇండ్లు లబ్దిదారులకు కేటాయించాల్సింది ఉందని అన్నారు.మీడియా మిత్రులకు సైతం ఇండ్ల విషయంలో త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని రెవెన్యూ,గృహ నిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌తో మాట్లాడడం జరిగిందని అన్నారు.



# ప్రభుత్వ పథకాల అమలు వీఆర్వోలది కీలకపాత్ర

## విఆర్వో వ్యవస్థను పునరుద్దరించాలి

## పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సిఎంకు లేఖ

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో కీలకపాత్ర పోషించే వీఆర్వో వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరుద్దరించాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి కోరారు.మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖను పంపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదిగా ఉంటూ ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో అర్హులైన వారికి అందించడంతో పాటు భూసమస్యలు పరిష్కారంలో గ్రామ రెవెన్యూ అధికారులు కీలకపాత్ర పోషించారని చెప్పారు.విఆర్వో వ్యవస్థను రద్దుచేయడం దురదృష్టకరమని,క్షేత్రస్థాయిలో విఆర్వో వ్యవస్థకు ఎటువంటి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయకుండా రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ కార్యాలయాల్లోని విఆర్వో వ్యవస్థను ఏకపక్షంగా రద్దు చేస్తున్నామంటూ రాష్ట్రవ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న సుమారు 5 వేల విఆర్వో పోస్టులను ఒక్క కలం పోటుతో రద్దుచేసి రెవెన్యూ వ్యవస్థను నిర్వీర్యం చేయడంతో పాటు ఇతర ప్రభుత్వ విభాగాల్లో ఐదు వేల ఖాళీ



పోస్టుల్లో విఆర్వోలను సర్దుబాటు చేయడంతో సుమారు 10 వేలకు పైగా ప్రభుత్వ విభాగాల్లో భర్తీ చేసే పోస్టులను రద్దు చేసి నిరుద్యోగులకు తీరని అన్యాయం చేశారని అన్నారు.గ్రామాల్లో రెవెన్యూ భూముల సమస్యల పరిష్కారంలో విఆర్వోలు క్షేత్రస్థాయిలో పరిశీలించి పర్యటించి,రైతుల పంట నష్టాలకు పరిహారం అంచనా వేయడంతో పాటు వాస్తవిక పరిస్తితులకు అనుగుణంగా నివేదిక రూపొందించి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అర్హులను ఎంపిక చేయడంతో పాటు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలు పకడ్బంధీగా అమలు చేయడంలో ప్రధాన భూమిక పోషించడంలో కీలకపాత్ర పోషించిన విఆర్వోల సేవలను మరోమారు క్షేత్రస్థాయిలో భూసమస్యల పరిష్కారంతో పాటు,ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత పకడ్బందీగా అమలు కోసం విఆర్వోలు వ్యవస్థను పునరుద్దరించాలని రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు తగు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కోరారు.

# ఆదాయపు పన్ను రద్దుకు పెన్షనర్ల పోస్టుకార్డుల ఉద్యమం

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని పాత పెన్షన్ పథకం పునరుద్దరణ కోస పిఎఫ్ఆర్‌డిఎ చట్టాన్ని రద్దు చేయాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ డిమాండ్ చేశారు.ఈనెల 23న కేంద్ర బడ్జెట్ లోక్‌సభలో ప్రవేశపెట్టనున్న దృష్ట్యా మంగళవారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో సమావేశమై ప్రధానమంత్రికి,కేంద్ర ఆర్థికమంత్రికి పోస్టుకార్డులపై వినతులు రాసి ధరూర్ క్యాంపులో ఉన్న పోస్టల్ డబ్బాలో పోస్టుకార్డులు వేశారు.తమకు ప్రతి నెలా ఇచ్చే గౌరవ భృతి పెన్షన్ అంటూ,లేదా ఆదాయ పన్ను పరిమితి 15 లక్షలకు పెంచాలని ఆ పోస్టుకార్డులో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్,ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,సహాయ అధ్యక్షుడు పిసి హన్మంతరెడ్డి,ఉపాధ్యాక్షులు వెల్ముల ప్రకాష్‌రావు,ఎండి యాకూబ్,జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,మెట్‌పల్లి అధ్యక్షుడు గంగారాం,జిల్లా ప్రతినిదులు దేవేందర్‌రావు,సయ్యద్ యూసుఫ్,ఎండి ఎక్బాల్,ప్రసాద్, మధుసూ దన్‌రావు,భీమయ్య,హన్మండ్లు,జిల్లా,డివిజన్ మండల యూనిట్ల పెన్షనర్ల ప్రతినిదులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి మిత్రుల సాయం రూ.30 వేలు

*.ధర్మపురి,ప్రభాతవార్త :*

రైలు ప్రమాదంలో చనిపోయిన ఓ మృతుని కుటుంబానికి మిత్రులందరూ కలిసి మృతుని కుటుంబానికి రూ.30 వేల సాయం అందించారు.వివరాలు ఇలా ఉన్నాయి.ధర్మపురి మండలం జైన గ్రామానికి చెందిన ఎక్కోటి బాలవీర్ ఇటీవల రైలు ప్రమాదంలో మరణించగా,మృతుడి కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు.దాంతో అతడి మిత్రులు కలిసి రూ.30 వేలు సేకరించి మంగళవారం తన కుటుంబ సభ్యులకు అందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మహేష్,గంగారాం,కృష్ణ,చారి,రవి,బాలచందర్ తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి పరామర్శ

*మెట్‌పల్లి, ప్రభాతవార్త:*

మెట్‌పల్లి మండలం చౌలమద్ది గ్రామానికి చెందిన గడ్డం శంకర్ ఇటీవల



మృతి చెందగా.. మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మృతుడి గృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కృష్ణారావు వెంట మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలేటి మహిపాల్‌రెడ్డి, సైద గంగాధర్, నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన రోడ్డు

## -- మరమ్మత్తు చేయాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండలం మడక మాజీ ఎంపిటిసి ఆవుల ముత్తయ్య సుల్తానాబాద్ నుండి గుంపుల వరకు అర్ అండ్ బి రహదారి ప్రమాదకరంగా మారిందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు మడక మాజీ ఎంపిటిసి ఆవుల ముత్తయ్య ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సుల్తానాబాద్ నుండి గుంపుల వరకు వెళ్ళే అర్ అండ్ బి రహదారి ప్రయాణికులకు ప్రమాదకరంగా మారిందని, కొన్ని చోట్ల గుంతల మయమై ప్రయాణికులకు ప్రమాదకరంగా వాహనాలకు ఇబ్బందికరంగా మారిందని, అదే విధంగా సుల్తానాబాద్ ఎంపిడివో కార్యాలయం నుండి గుంపుల సైడ్ రోడ్డు సుమారు 500 మీటర్లు అలాగే పోత్కపల్లి పోలీస్ స్టేషన్ నుండి రైల్వే స్టేషన్ నుండి రైల్వే గేట్ వరకు కిలోమీటర్లు వరకు అలాగే భాయమ్మపల్లి నుండి ఇందుర్తి గ్రామం వరకు సుమారు కిలోమీటర్ల పోడవునా గుంతలమయమై, బురదమయమై ప్రయాణికులకు ప్రమాదకరంగా వాహనదారులకు ఇబ్బందికరంగా ఉందని సంబంధిత కాంట్రాక్టర్ ద్వారా గాని లేదా డిపార్ట్‌మెంట్ ద్వారా కానీ తాత్కాలిక అత్యవసర మరమ్మత్తులు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు మడక మాజీ ఎంపిటిసి ఆవుల ముత్తయ్య తెలిపారు.

# మల్యాలలో మొదలైన మొహర్రం వేడుకలు

*మల్యాల, ప్రభాత వార్త:*

మల్యాల మండల కేంద్రంలో మొహర్రం వేడుకలు మొదలయ్యాయి. ఈ సందర్భంగా పలువురు భక్తిశ్రద్ధలతో పీర్ల పండుగ సందర్భంగా పెద్దపులి వేషధారణలో పలువురు తమ మొక్కును చెల్లించుకున్నారు. దీంతో మల్యాలలో పెద్ద పులుల పండుగ వాతావరణం నెలకొంది.



# జిల్లా స్థాయి చెస్ పోటీలలో అల్ఫోర్స్ విద్యార్థుల ప్రతిభ

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఇటీవల కరీంనగర్ చెస్ అసోసియేషన్ వారి సౌజన్యంతో జీనియస్ చెస్ అకాడమి వారు నిర్వహించినటువంటి జిల్లా స్థాయి పోటీలలో అల్ఫోర్స్ విద్యార్థులు అగ్రగామిగా నిలిచి రాష్ట్ర స్థాయి గుర్తింపును కైవసం చేసుకున్నారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆర్.సుచరిత అండర్ 11 బాలికల విభాగంలో తృతీయ స్థానం, జి.ఆయన్ 4వ గతరగతి అండర్ 9 విభాగంలో 2వ స్థానం, ఎన్.వేదాంశ్ 4వ తరగతి అండర్ 9 బాలుర విభాగంలో 3వ స్థానం, ఎం.లికిత్ 6వ తరగతి అండర్ 11 బాలుర విభాగంలో మొదటి స్థానం, ఎస్.సర్‌హర్షిని 7వ తరగతి అండర్ 11 బాలికల విభాగంలో 2వ స్థానం, సాయి ప్రణవి 6వ తరగతి 6వ స్థానం, అద్వేతయ 8వ తరగతి అండర్ 12 బాలికల విభాగంలో 2వ స్థానం కైవసం చేసుకోవడంతో మంగళవారం విజేతలందరికీ పుష్పగుచ్ఛాలను అందజేసి భవిష్యత్తులో నిర్వహించబడే మరిన్ని విజయాలను నమోదు చేయాలని కోరారు.



అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అర్హత పత్రాలను అందజేశారు. విజేతలందరు అద్భుతమైన విజయాలను నమోదు చేసి తెలంగాణకే వన్నె తేవాలని కోరారు. అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న విద్యార్థులందరూ విధిగా వివిధ పోటీలలో పాల్గొని విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా ఏబీవీపీ 76వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా 5వేల మంది విద్యార్థులతో కలిసి కరీంనగర్ నగరంలో శోభాయాత్ర, బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జానారెడ్డి స్వామి వివేకానంద సరస్వతి చిత్రపటాలకు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోవు రోజుల్లో కూడా ఏబీవీపీ దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున వినూత్నకార్యక్రమాలు నిర్వహించనుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విభాగ్ కన్వీనర్ కోడి అజయ్, జిల్లా ప్రముఖ్ రాచకొండ గిరి బాబు, జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు, నగర కార్యదర్శి బామాండ్ల నందు, రాష్ట్ర కార్యసమితి సభ్యులు అంజన్న, స్టేట్ ఎస్ఎఫ్‌డి ఫోరమ్ కో కన్వీనర్ ప్రమోద్, వంశీ, విష్ణు, ప్రదీప్, విగ్నేష్, విష్ణు, ప్రశాంత్, ఆకాష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## ఏబీవీపీ సంఘంకు ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపిన బండి సంజయ్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** అఖిల భారత విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) ఏర్పాటై 75 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు మంగళవారం ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 75 ఏళ్ల క్రితం ఢిల్లీలో ఐదుగురితో ప్రారంభమై మారుమూల గ్రామాల నుండి మహానగరాల వరకు విస్తరిస్తూ 50 లక్షలకుపైగా సభ్యత్వంతో దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఆవిర్భావించిన ఏకైక సంస్థ ఏబీవీపీ మాత్రమే అని కొనియాడారు. ఎమర్జెన్సీ వ్యతిరేక ఉద్యమంలో ఏబీవీపీ పాత్ర మరువలేనిదని, ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సత్యగ్రహాలు చేసి జాతిని ఏకం చేసిన సంస్థ ఏబీవీపీ అని, వెంకటయ్య నాయుడు, సుశీల్ కుమార్ మోదీ, అరుణ్ జైట్లీ, జేపీ నడ్డా సహా ఎందరో నాయకులు ఏబీవీపీ నుండి ఎదిగినవారే అని, సేవ్ అసోం టుడే.. సేవ్ ఇండియా టుమారో నినాదంతో చారిత్రాత్మక అసోం ఉద్యమంలో ప్రత్యేకంగా పాల్గొన్న విద్యాసంస్థ ఏబీవీపీ అని, ఇంజనీరింగ్, మెడిసిన్ సహా వివిధ విభాగాల్లో లీడర్ షిప్‌ను అందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలతో దూసుకుపోతున్న ఏబీవీపికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాలి

- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- వేములవాడలో కృతజ్ఞత సభలో పాల్గొన్న బండి
- బండిని ఘనంగా సన్మానించిన నాయకులు, కార్యకర్తలు

**వేములవాడ, ప్రభాతవార్త:** ఎన్నికల వరకే రాజకీయాలని, ఆ తరువాత రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి అందరూ కలిసి సహకరించాలని, అందరి సహకారంతో అభివృద్ధి చేయడం జరుగుతుందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఎంపీగా గెలిచి, కేంద్ర మంత్రి అయిన సందర్భంగా వేములవాడలో జరిగిన కృతజ్ఞత సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను కింది స్థాయి నుంచి ఎదిగిన వ్యక్తినని, కార్యకర్తలకు ఏ కష్టమొచ్చిన అండగా ఉంటానని, అత్యధిక మెజారిటీతో గెలిపించిన వేములవాడ నియోజక వర్గ ప్రజలకు, కుల సంఘాల నాయకులకు రుణ పడి ఉంటానని అన్నారు. కేంద్ర మంత్రిగా ఉన్నందున వేములవాడ నియోజక వర్గ అభివృద్ధికి ఎక్కువ నిధులు తీసుకొచ్చి, అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు సిద్ధమని, ఈ విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి నియోజక వర్గాన్ని అన్ని విధాల





అభివృద్ధి చేసుకుందామనికోరారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం లేకుంటే 370 ఆర్టికల్ రద్దు చేసే సాహసం ఎవరూ చేసే వాళ్లు కారని, మొన్నటి వరకు పార్లమెంట్ చేసే చట్టాలు జమ్మూకాశ్మీర్‌లో వర్తించేవికావని, భారతీయ జెండా ఎగిరేది కాదని, అందుకే 370 ఆర్టికల్‌ను రద్దు చేశాక అక్కడ అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని అన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధి కోసం కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను కలిశానని, నియోజక వర్గంలోని ఎమ్మెల్యే సహా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కొండగట్టు, రాజన్న ఆలయాలను అభివృద్ధి చేసి తీరుతానని అన్నారు. వేములవాడ నియోజక వర్గ అభివృద్ధికి ఎక్కువ నిధులు తీసుకొచ్చి, అభివృద్ధి చేస్తానని, అందరం కలిసి నియోజక వర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, నాయకులు వికాస్ రావు, ఎర్రం మహేష్, కుమ్మరి శంకర్, రేగుల మల్లికార్జున్, అల్లాడి రమేష్, గోపు బాలరాజ్, బండ మల్లేశం, రేగుల సంతోష్ బాబు, మార్త సత్తయ్యతోపాటు నియోజక వర్గంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భగవతిలో విద్యార్థి పాలకవర్గము ప్రమాణ స్వీకారోత్సవం



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ భగత్‌నగర్‌లోని భగవతి పాఠశాలలో ఎన్నికల ద్వారా ఎన్నుకోబడిన పాఠశాల పాలకవర్గము ప్రమాణ స్వీకారోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. పాఠశాల హెడ్ బాయ్‌గా, హెడ్ గర్ల్‌గా ఎన్నికైన జి.రవిచంద్ర, కె.వైష్ణవిలచే, పాఠశాలలో ఉన్నటువంటి గ్రూపులు అగ్ని, త్రిశూల్, పృథ్వి గ్రూపుల నుండి ఒక్కో గ్రూపులోని టీమ్ లీడర్‌లచే పాఠశాలల చైర్మన్ బి.రమణరావు, డైరెక్టర్ బి.విజయలక్ష్మి విద్యార్థులచే ప్రమాణస్వీకారాన్ని చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ హుండీ లెక్కింపు

- 38 రోజుల హుండీ ఆదాయం రూ.1,88,69,697 రూపాయలు

**వేములవాడ, ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు మంగళవారం జరిగింది. ఆలయంలోని ఓపెన్ స్లాబ్‌లో 38 రోజుల ఆలయ హుండీ లెక్కింపును చేపట్టారు. కాగా, హుండీ ఆదాయం 1కోటి 88లక్ష 69వేల 697 రూపాయలు వచ్చిందని, బంగారం 360 గ్రాముల 100 మిల్లీ గ్రాములు, వెండి 14 కిలోల 150 గ్రాములు సమకూరిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో వినోద్ రెడ్డి, ఎఈవోలు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బందితోపాటు ఎసి కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ తదితరులున్నారు. ఎస్‌పిఎఫ్ సిబ్బంది భద్రత నడుమ ఈ లెక్కింపు కొనసాగింది. లలిత సేవా సమితి స్వచ్ఛంద సేవకులచే హుండీ లెక్కింపు చేపట్టారు.



## తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆర్డీఓ

**చందుర్తి, ప్రభాతవార్త:** చందుర్తి తహశీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్ తనిఖీ చేశారు. కార్యాలయంలో జరుగుతున్న వివిధ రకాల ధరణి పనుల వివరాలను తహశీల్దార్ శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ సిబ్బంది సమయ పాలన పాటించాలని కోరారు.



## జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్‌లో అద్వితా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థి ప్రతిభ

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ భగత్ నగర్‌లోని అద్వితా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థి ఎస్.శ్రావిక ప్రముఖ జీనియస్ చెస్ అకాడమీ వారు నిర్వహించిన జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్‌లో మూడవ ర్యాంకును సాధించడం జరిగింది. ఈ సందర్భంగా అద్వితా ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ సౌగాని అనుదీప్ జిల్లా స్థాయిలో తమ పాఠశాల విద్యార్థి చక్కని ప్రతిభతో, మంచి ఏకాగ్రతతో టోర్నమెంట్‌లో మూడో ర్యాంకును సాధించడం అభినందనీయమన్నారు. మా విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించే విధంగా తమ వంతు ప్రోత్సాహాన్ని అందిస్తున్నామన్నారు. విద్యార్థి డైరెక్టర్, ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రజా సమస్యలు పరిష్కరించి ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

## -- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు, వాగ్దానాలు నెరవేర్చాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు మోకాళ్లపై నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించి అనంతరం తహశీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలో ఉన్న ప్రభుత్వ భూములను కాపాడాలని, పేద ప్రజలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీని ఏకకాలంలో చేయాలని, మహాలక్ష్మి పథకంలో భాగంగా 18 సంవత్సరాల నిండిన మహిళలకు నెలకు రూ. 2500 చొప్పున జీవన భృతి ఇవ్వాలని అన్నారు. వెంటనే రైతు భరోసా పథకం ద్వారా ఖరీఫ్ సీజన్ ఎకరానికి 7500 రైతు అకౌంట్ లో వేయాలని వ్యవసాయ కూలీలకు 12వేల రూపాయలు ఇవ్వాలని, కౌలు రైతులకు 15000 రూపాయలు నేరుగా వారి అకౌంట్ లో వేయాలని అన్నారు. ఇంటి స్థలం లేని వారికి 200 గజాల ఇంటి స్థలం కేటాయించాలని, ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు కేంద్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఇవ్వాలని నిరుద్యోగ



భృతి, 3116 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీని నిలబెట్టుకోవాలని, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలకు ప్రవేశపెట్టాలన్నారు. పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజ్ రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఆన్‌లైన్ ఇబ్బందులతో గృహజ్యోతి పథకానికి అర్హులు కానీ వారందరికి గృహ జ్యోతి పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్, నాయకులు చెల్పూరి రాములు, దండిగారి సతీష్, వద్దూరి కిషోర్, జక్కుల రమేష్, రావుల ఓదెలు, కన్నం సదానందం, సిరికొండ పోచయ్య, రాజు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# గృహజ్యోతి కి దరఖాస్తు చేసుకున్న జీరో బిల్లు రాక పేద ప్రజల అవస్థలు

## కొత్తపల్లిలో కరెంటు అధికారుల దాడులు

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

ప్రజా పాలన వచ్చిందని, ప్రజా సమస్యలు తీరుతాయని సామాన్యుడు సంబరపడిన, ప్రస్తుత పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. కాంగ్రెస్ ఇచ్చిన హామీలో ప్రధానమైనది గృహాలకు ఉచిత కరెంటు. 200 యూనిట్ల లోపు వాడుకుంటున్నటువంటి గృహాలకు ఉచిత కరెంటు ఇస్తామన్న కాంగ్రెస్ హామీ అమలులో మాత్రం సామాన్యుడిని ముప్పు తిప్పలు పెట్టినటువంటి పరిస్థితిగా కనబడుతుంది. విద్యుత్ శాఖ అధికారులు ఇండ్లలోకి వచ్చి ప్రజాపాలన దరఖాస్తు నెంబర్లు, మీటర్ నెంబర్లు, రేషన్ కార్డు నెంబర్లు రాసుకొని వెళ్ళినప్పటికీ మున్సిపల్ కార్యాలయంలో మరొకసారి దరఖాస్తులు పెట్టుకున్నప్పటికీ జీరో బిల్లులు రాలేనటువంటి పరిస్థితి ఉన్నది. దీనికి సామాన్యుడు బాధ్యుడా కారణం ఏమిటి... ఎవరు బాధ్యులు అనే సందేహం వ్యక్తం అవుతుంది. ఇది అదునుగా చూసుకొని మంగళవారం నాడు కొత్తపల్లి పరిధిలో లైన్‌మెన్లు ఇండ్ల చుట్టూ తిరుగుతూ కరెంటు బిల్లులు కట్టాలి లేకపోతే మీ కరెంటు కట్ చేస్తామని, కరెంటు కట్ చేసినటువంటి పరిస్థితులు ఏర్పడగా సామాన్యుడు బిల్లులు కట్టలేక లబోదిబోమంటున్నారు.



### ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న జీరో బిల్లు రావడం లేదు

**ఆటో డ్రైవర్ హాబీబ్ (కొత్తపల్లి)**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి నివాసి అయిన హాబీబ్ ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. అతడు ప్రజా పాలనలో జీరో బిల్లు కోసం గృహజ్యోతిలో దరఖాస్తు చేసుకున్నాడు. అయినప్పటికీ జీరో బిల్లు రావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జీరో బిల్లు రానివారు బిల్లు కట్టనవసరం లేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించడంతో తాము బిల్లులు కట్టలేదని, ఇప్పుడు కరెంటు అధికారులు వచ్చి కరెంటు కట్ చేస్తామని అంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు మాకు 6822 రూపాయల కరెంటు బిల్లు వచ్చిందని, వచ్చిన కరెంటు బిల్లు కట్టలేక ఆటో నడవలేక జీరో బిల్లు రాలేక ముప్పు తిప్పలు పడుతున్నట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా అధికారులు గానీ స్థానిక నాయకులు గానీ 200 యూనిట్ల లోపు కాలుతున్నటువంటి ఇండ్లకు జీరో బిల్లు వచ్చేటట్లుగా చేయాలని, సామాన్యులను ఇబ్బందులు పెట్టొద్దని కోరాడు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

## డిప్యూటి డిఎంహెచ్‌వో డాక్టర్ చందు

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిప్యూటి డిఎంహెచ్‌వో డాక్టర్ చందు వైద్య సిబ్బందికి సూచించారు. జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల వైద్యులు, సూపర్‌వైజర్లు, హెల్త్ అసిస్టెంట్ (ఫీమేల్) అందరికి వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధులు (డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, డయేరియా) మీద రివ్యూ మీటింగ్ జమ్మికుంట ఆరోగ్య ఉప కేంద్రం వన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటి డిఎంహెచ్‌వో డాక్టర్ చందు వైద్యులు, వైద్య సిబ్బందికి పలు సూచనలు ఇవ్వడంతో పాటు వర్షాకాలంలో సంభవించే వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే పాటించాలని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలందరూ ప్రభుత్వ వైద్యాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఫర్హాను ఉద్దీన్, కార్తీక్, మహోన్నత, సంధ్యారాణి, చందన, అనిల్, హిమబిందు, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ శంకర్ రెడ్డి, సూపర్‌వైజర్లు అరుణ, రత్నకుమారి, స్వరూప, సదానందం, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కమలాపూర్ తహశీల్దార్ కు రైతుల సమస్యలపై వినతి పత్రం అందజేత

## -- బిజెపి కమలాపూర్ మండల కమిటీ

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బిజెపి కమలాపూర్ మండల కమిటీ, కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కమలాపూర్ తహశీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. కమలాపూర్ మండల రైతుల తరఫున వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కమలాపూర్ మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలని, పంట నష్టానికి ఎకరాకు రూ. 15వేల పరిహారం ఇవ్వాలని, పంటలకు కనీస మద్దతు ధర పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు గండ్రా సారయ్య, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు బండి కోటేశ్వర్, రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు సింగబోయిన రవీందర్ యాదవ్, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి పోడిటి భిక్షపతి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు పెండ్యాల ప్రభాకర్ రెడ్డి, మండల కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పెండ్యాల తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త

# తక్కలపల్లిలో తాగునీటి బోర్‌వెల్ ప్రారంభం

*మల్యాల, ప్రభాత వార్త:*



ఫాతిమానగర్ ఆటో రేషన్ సొసైటి ఆధ్వర్యంలో తక్కలపల్లి గ్రామంలోని ఎస్‌సి కాలనీలో ప్రజలకు తాగునీటి కోసం సోమవారం బోర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రీత, మాజీ సర్పంచ్ లక్ష్మినారాయణ, సొసైటి ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ దీప్తి, వేలంగి సొసైటి ప్రతినిధులు మర్రి మల్లేశం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, రూప, స్రవంతి, మౌనిక లు పాల్గొన్నారు.

# మల్యాలలో సోనియమ్మ గుడి వద్ద వైయస్ఆర్ జయంతి

*మల్యాల, ప్రభాత వార్త:*



మల్యాల మండల కేంద్రంలోని సోనియమ్మ గుడి వద్ద దివంగత మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కత్తిరించి వైఎస్ఆర్ అమర్ రహే.... నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నేరెళ్ల సతీష్ రెడ్డి, మాజీ ఎంపిపి దారం ఆదిరెడ్డి, నాయకులు కటుకం వినయ్, కోరేపు వెంకటేష్, అల్లూరి రాజిరెడ్డి, ప్రశాంత్, తిరుపతి, రాజేశ్వర్ రెడ్డి, జగదీశ్వర్, నక్క అనిల్, ప్రశాంత్, మారుతి, ఇమామ్, మల్లేశం పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ విద్యార్థులకు అదనంగా బస్సు నడపాలి

*మల్యాల, ప్రభాత వార్త:*

మల్యాల మండలంలోని నూకపల్లి మోడల్ స్కూల్ లో విద్యార్థులకు జగిత్యాల ఆర్టీసి డిపో ఆధ్వర్యంలో నడుస్తున్న ఒక్క బస్సు వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సుమారు 120 - 150 మంది విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు వివిధ గ్రామాల నుండి ఇదే బస్సులో చేరుకుంటారని, విద్యార్థులకు బస్సు సరిపడక అనేక ఇబ్బందులు పాడటమే కాకుండా ప్రమాదాలకు లోనయ్యే ప్రమాదం ఉందని మల్యాల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నేరెళ్ల సతీష్ రెడ్డి, ఎన్ఎస్‌యుఐ మండల శాఖ అధ్యక్షులు కోరేపు వెంకటేష్, పోతారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంటే అరుణ్ కుమార్ సోమవారం జగిత్యాల ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్ కు అందజేసిన వినతి పత్రంలో కోరారు. మోడల్ స్కూల్ లో చదివే విద్యార్థులకు బస్సు ప్రయాణం ఇబ్బంది కలగకుండా అదనంగా బస్సు నడపాలని ఈ సందర్భంగా వారు కోరారు.



# చెత్త శుద్ధీకరణతో బహుళ ప్రయోజనాలు

**- డంపింగ్ యార్డ్‌తో ఇబ్బందులు లేకుండా చర్యలు**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

చెత్త శుద్ధీకరణతో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు తెలిపారు. పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేట శివారులోని పెద్దపల్లి మున్సిపల్ డంప్ యార్డ్ వద్ద ఏర్పాటు చేసిన బయో మైనింగ్ మిషన్‌ను మంగళవారం ఎమ్మెల్యే కౌన్సెలర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాల్లో వెలువడ్డ చెత్త డంపింగ్ యార్డ్‌లో ఏళ్ల తరబడి నిల్వ ఉండి సమస్యలు ఏర్పడుతున్నాయని, శుద్ధి చేస్తే దాని నుంచి రైతులకు ఉపయోగపడే ఎరువులు అందించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సెలర్లు నూగిల్ల మల్లయ్య, బూతగడ్డ సంపత్, ఎరుకల కల్పన రమేష్, సాబీర్ ఖాన్, మెనేజర్ శివ ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాంమోహన్ రెడ్డి, నాయకులు సందనవేన రాజేందర్, మ స్రత్, కొమ్ము శ్రీనివాస్, కొమ్ము అభిలాష్, కొమ్ము కరుణాకర్, గజ్జెల కనుకయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**జ్వరాల నియంత్రణకు చర్యలు...**

గౌరెడ్డిపేటలో వ్యాపించిన జ్వరాలు నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే విజయ రమణా రావు ప్రజలకు భరోసా ఇచ్చారు. డంపింగ్ యార్డ్ వల్ల ప్రజలు అనారోగ్యాల బారీన పడ్డారని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగా, స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో కలిసి బుధవారం పర్యటిస్తానని, వ్యాధులు ప్రబలకుండా ముందస్తు వైద్య సేవలు అందించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



## కోల్ బెల్ట్ ఏరియాకు నామినేటెడ్ పండుగ

**- కనీస వేతన సలహా మండలి చైర్మన్‌గా జనక్ ప్రసాద్**

**- సింగరేణి కార్మికులలో వెల్లివిరిసిన ఆనందం**

**- కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలుపుతున్న కార్మిక వర్గం**

గోదావరిఖని, ప్రభాతవార్త.

దాదాపు పది సంవత్సరాల తరువాత సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియా కార్మిక నాయకునికి రాష్ట్ర ప్రభుత్వం ఓ అరుదైన అవకాశం కల్పించింది. ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్‌ను కనీస వేతన చట్టం సలహా మండలి చైర్మన్‌గా నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా సోమవారం ప్రకటించిన వివిధ శాఖలకు కాంగ్రెస్ పార్టీ శ్రేయోబిలాషులకు వారి వారి సామర్థ్యం, ఆసక్తిని గమనించి 34శాఖలలో ముప్పై నాలుగు సమర్ధవంతమైన నాయకులను ఎంపిక చేసింది, అందులో జనక్‌ప్రసాద్ ఒకరు. సింగరేణి కార్మిక వర్గం నుంచి ఇప్పటి వరకు శాసన సభ్యులుగా నియమితులయ్యారు. ఇలాంటి చైర్మన్ పదవులకు ఇంతకు ముందు నియామకం జరిగిన దాఖలాలు లేవు. అయితే ఒక కార్మిక వర్గం సంఘటిత-అసంఘటిత కార్మిక వర్గానికి వారి శ్రమకు తగ్గ ఫలితం ఇచ్చే విధానంలో కార్మిక నాయకులుగా సుదీర్ఘ అనుభవం ఉన్న జనక్ ప్రసాద్ లాంటి నాయకులను ఎంపిక చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి, ఇతర అధిరథ మహా నాయకులకు కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలుపుతున్నారు. కాగా జనక్ ప్రసాద్ రాష్ట్ర మినిమం వెజేస్ అడ్వయిజరీ బోర్డు చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా ఐఎన్‌టియుసి అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ నాయకులు హర్షం తెలిపారు. అలాగే రాష్ట్ర మినిమం వెజేస్ అడ్వయిజరీ బోర్డు చైర్మన్‌గా నియామకానికి కృషి చేసిన ఐఎన్‌టియుసి జాతీయ కమిటీ అధ్యక్షులు జి.సంజీవ రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేలు, ఎంపీలకు జనక్ ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. అలాగే బుధవారం నాడు హైదరాబాద్‌లో జరిగే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సింగరేణి కార్మిక సంఘాల నాయకులు, కోల్‌బెల్ట్ ఏరియా నుంచి పెద్ద సంఖ్యలో హాజరు కావాలని సన్నాహాలు చేస్తున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా బిజెపి రాస్తారోకో

**- జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను, వైద్య అధికారులను సస్పెండ్ చేయాలి**

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శీలారపు పర్వతాలు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్య వైఖరికి నిరసగా బిజెపి ఆధ్వర్యంలో మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శీలారపు పర్వతాలు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి యందు సెప్టిక్ ట్యాంక్ సంప్‌లో పడి బాలుడు తీవ్ర గాయాలతో కరీంగనర్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని, ఆసుపత్రి సూపరింటెండెంట్ పర్యవేక్షణ లోపం, నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని అన్నారు. వెంటనే జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్య అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతంకాకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సూపరింటెండెంట్, వైద్య అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని అనంతరం కలెక్టర్‌కు బిజెపి నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వర్ రావు, పొల్సాని సంపత్ రావు, మేకల శ్రీనివాస్, ఒళ్లె తిరుపతి, ఎర్రోళ్ల శ్రీకాంత్, వేల్పుల రమేష్, పడాల శ్రీనివాస్, గుడ్ల సతీష్, పెంజర్ల రాకేష్, కుక్క వంశీ, గాధరి సతీష్, పిట్ట వినయ్, కందుల సదయ్య, కందుల రాజేందర్ తదితరులున్నారు.



## జిఎం ఆఫీస్ ముందు ధర్నాను విజయవంతం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణలోని బొగ్గు బ్లాక్‌లను సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేస్తూ నేడు సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయం ముందు సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని యూనియన్ ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి మెండే శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గోదావరిఖని శ్రామిక్ భవన్ సిఐటియు కార్యాలయంలో యూనియన్ ఆర్జీ 1 బ్రాంచి కమిటీ సమావేశం నాయకులు ఎస్‌కె గౌస్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అన్వేషించిన బొగ్గు బ్లాక్‌లను సింగరేణి సంస్థకు కేటాయించకుండా గుత్త పెట్టుబడిదారులకు, బడా వ్యాపారులకు ఈ వేలం ద్వారా అమ్మాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని, దీన్ని అడ్డుకునే ఆందోళనల్లో భాగంగా నేడు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి సురేష్, జి.సాయి కృష్ణ, ఎ.శంకరన్న, వంగల శివరాంరెడ్డి, వెంకటేశ్వర్లు, నంది నారాయణ, సాగర్, జంగాపల్లి మల్లేష్ తదితరులున్నారు.




# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపుర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## 76వ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆవిర్భావ వేడుకలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) 76వ ఆవిర్భావ వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ విభాగ హాస్టల్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్ మాట్లాడుతూ 1949 జులై 9న ఢిల్లీ కేంద్రంగా ప్రారంభమై జాతీయవాద సిద్ధాంతాలతో ఎంతో మంది విద్యార్థులను జ్ఞాన శీల ఏకత సాధనలకై జాతీయ పునఃనిర్మాణం కోసం పని చేస్తున్న విద్యార్థి సంఘం అని అన్నారు. విద్యా రంగ సమస్యలను ఎత్తి చూపుతూ విద్యార్థుల గొంతుకగా మారి ఎన్నో ఉద్యమాలు



నిర్వహించిందని, నేటికి 76 వసంతాలు పూర్తి చేసుకొని అతి పెద్ద విద్యార్థి సంఘంగా నేడు ప్రపంచ వ్యాప్తంగా అవతరించిందని అన్నారు. దేశ హితం కోసం పని చేస్తున్న విద్యార్థి సంఘం ఎబివిపి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రిషి, సిద్ధార్థ, వినయ్, నిశాంత్, సిద్ధార్థ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ కోర్టు ఎజిపిగా ఆవుల లక్ష్మీరాజం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా సుల్తానాబాద్‌కు చెందిన సీనియర్ న్యాయవాది ఆవుల లక్ష్మీరాజంను నియమిస్తూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతోపాటు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులకు, బార్ అసోసియేషన్ న్యాయవాదులకు ఆవుల లక్ష్మీరాజం కృతజ్ఞతలు తెలిపారు. ఆవుల లక్ష్మీరాజం నియామకం పట్ల సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ కార్యవర్గం హర్షం వ్యక్తం చేశారు.

## 22 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

సుల్తానాబాద్ మండలంలోని ఐతరాజ్‌పల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన 22 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్‌కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో ఎన్ఫోర్స్‌మెంట్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఐతరాజ్‌పల్లి గ్రామంలో యార్ల మల్లయ్య ఇంటి వద్ద ఆటోలో తరలించడానికి సిద్ధంగా ఉన్న 22 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తనిఖీల్లో పట్టుకున్నామని అన్నారు. సదరు రేషన్ బియ్యాన్ని పెద్దపల్లి ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించారు.



# పేరుకే సామాజిక ఆరోగ్య కేంద్రం

### రెండేళ్లయిన భర్తీకాని క్యాడర్ పోస్టులు
### డిప్యూటేషన్‌పై వైద్యుల విధులు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తుంది. గంభీరావుపేట మండల కేంద్రంలో పేరుకే సామాజిక ఆరోగ్య కేంద్రంగా మిగిలింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి సామాజిక ఆరోగ్య కేంద్రానికి మారి రెండేళ్లు కావస్తున్న క్యాడర్ పోస్టులు మాత్రం భర్తీ కావడం లేదు. ఏళ్ల తరబడిగా డిప్యూటేషన్‌పై వైద్యులు ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్నారు. రోజు రోజుకు ప్రభుత్వ ఆస్పత్రికి పెరుగుతున్న రోగులకు అందుబాటులో వైద్య సేవలు అందడంలేదని ఆస్పత్రికి వెళ్లే నిరుపేద రోగులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్పెషలిస్టులయిన ఫీడియాట్రిక్, గయినకాలోజిస్టు, అనస్థీషియా నిపుణుల పాటు జనరల్ వైద్యులు ఉండాల్సిండగా ఏళ్ల తరబడిగా పోస్టులు మాత్రం భర్తీకావడంలేదు. నల్గురు వైద్యులు డిప్యూటేషన్‌పై ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్నారు తప్ప ఆస్పత్రి నందు పూర్తిస్థాయి వైద్యులు కేటాయింపుకు నోచుకోవడంలేదు. హెడ్ పోస్టు ఖాళీగా ఉండగా, ల్యాబ్‌టెక్నిషియన్, ఫార్మాసీస్టు పోస్టు మాత్రం డీఎంహెచ్ పరిధిలో వారు పనిచేస్తున్నారు. పన్నెండు మంది సీస్టర్స్ మాత్రం ఆస్పత్రిలో ఉండి వైద్య సేవలు అందిస్తున్నారు. డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న వైద్యులు ఒక వేళ వారికి కేటాయించిన స్థలాలకు వెళ్తే ఇక్కడ వైద్య సేవలు అందకుండా పోయే అవకాశాలున్నాయి. మండలంలో మొదటి నుండి ప్రైవేట్ ఆస్పత్రి లేకపోవడం రోజు రోజుకు ప్రభుత్వ ఆస్పత్రి వైపు రోగులు మొగ్గుచూపుతుండి అందుకు ఆస్పత్రికి సరిపడు సిబ్బంది, వసతులు లేకపోవడంతో ప్రాంత ప్రజలు పట్టణ ప్రాంతంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులను పరుగులు తీయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇకపోతే స్థానిక ఆరోగ్య కేంద్రంలో ముప్పయి పడకల ఆస్పత్రికి అఫ్‌గ్రెడ్ జరిగిన స్థల ప్రభావం మూలంగా కేవలం 18 పడుకలకు మాత్రమే వైద్య సేవలు అందిస్తు న్నారు. ఇప్పుడున్న ఆస్పత్రి సమీపంలో 15 ఫైనాన్స్ కింద రూ 1.20లక్షలతో 10 పడకల ఆస్పత్రి భవనాన్ని నిర్మిస్తున్నారు. నిర్మిస్తున్న భవనం సామాజిక ఆరోగ్య కేంద్ర పరిధిలోనా లేక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోనా నిర్మాణం పూర్తయితే కాని తెలిసే అవకాశాలు కనిపిస్తున్నాయి నిత్యం దాదాపు 150 మంది ఫేషెంట్స్ వచ్చి వెళ్తున్న ఆస్పత్రిలో సామాజిక ఆరోగ్య కేంద్రానికి సరిపడు సిబ్బంది, వసతులు కల్పించడంలో ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజలకు నమ్మకం కలిగేలా అధికారులు నాయకులు తగు చర్యలు తీసుకోని పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందేలా తగు చర్యలు తీసుకోవాలని ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా సీత్ల భవానీ పండుగ జరుపుకున్న గిరిజనులు

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

ప్రపంచం మొత్తంలో నివసిస్తున్న లంబాడీలు వారి సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా ప్రకృతి సంపద యొక్క పరిరక్షకులుగా జరుపుకునే పండుగ సీత్ల భవాని. ఈ పండుగ యావత్ జాతి ఔన్నత్యాన్ని చాటుతుంది. ఈ పండుగ పంట పొలాలు సాగు చేసే ప్రారంభంలో ప్రారంభం అవుతుంది. దీనిని ఆషాడ మాసంలో ఒక మంగళవారం జరుపుతారు. ఇది ప్రతి సంవత్సరం మంగళవారం నాడే జరపడం ఆనవాయితీ. ఇది లంబాడీల పండుగలో మొదటిది. ఈ పండుగలో భాగంగా తండాల సరిహద్దులోని పొలిమేర, కూడలి వద్ద ఏడుగురు సీత్ల భవాని(సాతియాడి) లను ప్రతిష్టించారు. పురుషులంతా డప్పు వాయిద్యాలు వాయిస్తూ కోళ్ళు, మేకలతో, మహిళలు, యువతులు బోనాలు ఎత్తుకోని నృత్యాలు చేసుకుంటూ అమ్మవారిని ప్రతిష్టించిన ప్రదేశానికి వెళ్తారు. ఈ క్రమంలో అందరూ కలిసి పాటు పాడుతారు. సీత్ల భవాని దగ్గరకు వెళ్ళి ప్రత్యేక పూజలు చేస్తారు. అమ్మవారికి నైవేద్యంగా గుగ్గిళ్ళు, లాప్సి పాయసం సమర్పిస్తారు. కోళ్ళు, మేకలను బలి ఇచ్చి వాటి పై నుంచి పశువులను దాటిస్తారు. అలా చేయడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని, పాడి పంటలు బాగా పండుతాయని బంజారాల నమ్మకం. దేవతను పూజించే క్రమంలో పెద్ద మనిషిని పూజారిగా ఉంచి అతని చేతుల మీదగా కార్యక్రమం



నిర్వహిస్తారు. ఎక్కువ పశు సంపద వృద్ధి చెందాలని, తండా ప్రజలందరిని దేవత సల్లంగా ఉండేలా దీవించాలని, పశువులకు ఎటువంటి రోగాలు రాకూడదని, ఎలాంటి దృష్టశక్తులు రాకుండా ఉండాలని తండావాసులు వారి పశువులను ఒకేచోట చేర్చి అందరూ కలిసి భవాని దేవతను పూజిస్తారు. తండాలో ఉన్న పశువులు, గోర్లు, మేకలు, కోళ్ళు, పశుసంపద పెరగాలని, దూడలకు పాలు సరిపోను ఉండాలని, గడ్డి బాగా దొరకాలని, క్రూర మృగాల బారిన పడకుండా ఉండాలని, అటవీ సంపద తరగకుండా ఉండాలని అమ్మవారికి మొక్కులు తీర్చుకుంటారు. యావత్ లంబాడీ సోదర, సోదరీమణులకు సీత్ల భవాని యాడి పండుగ శుభాకాంక్షలను బానోతు నరేష్ నాయక్ తెలిపారు.

# ఘనంగా సీత్లా భవాని వేడుకలు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



ప్రకృతిని పూజించే పండుగయిన సీత్లా భవాని వేడుకలు మంగళవారం గంభీరావుపేట మండలం జగదాంబతండాలో ఘనంగా జరిగాయి. గిరిజనుల పశుసంపద రక్షణ, వర్షాలు సకాలంలో కురిసి పంటలు బాగా పండాలని ప్రాచీన కాలం నుండి జరుపుకునే సీత్లా ఉత్సావాన్ని గోర్‌బంజారులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సీత్లా వేడుకలలో భాగంగా అమ్మవారికి నైవేధ్యాలు సమర్పించి వర్షాలు బాగా కురిసి, పంటలు బాగా పండాలని ప్రార్థించారు. సీత్లా పండగ రోజు ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని గిరిజన సంఘనాయకుడు అజ్మీరా భాస్కర్ ఈ సందర్భంగా కోరారు. సీత్లా భవాని వేడుకలలో పలువురు గిరిజన మహిళలు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రభావిత, ముంపు నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అందజేయండి

### – కలెక్టర్‌తో సమీక్షించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

**గోదావరిఖని, ప్రభాతవార్త.** సింగరేణి ప్రభావిత, ముంపు నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అందజేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను రామ గుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కోరారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్‌తో రామగుండం ఎమ్మెల్యే సమీక్షించారు. పలు సమస్యలపై కలెక్టర్ దృష్టికి తీసుకు పోయారు. గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్లనే సింగరేణి ప్రభావిత ప్రాంతాలకు అందాల్సిన పరిహార ప్యాకేజీ విసయం చాలా సంవత్సరాల తరబడి జాప్యం జరుగుతుందని, దీంతో నిర్వాసితులు కార్యాలయాల చుట్టూ తిరిగి అసహనానికి గురవుతున్నారని అన్నారు. నిర్వాసితులకు రావాల్సిన ఆర్అండ్ఆర్ ప్యాకేజీని వీలైనంత త్వరగా నిర్వాసితులకు అందజేయాలని, వారు భూములు త్యాగం చేయడం వల్లనే డ్యాములు ఏర్పడ్డాయని, డ్యాంలోని నీటి సౌకర్యంతో వేల మది రైతుల వ్యవసాయ భూములు సాగు చేసుకుంటున్నారని, ప్రజానీకానికి తాగునీరు అందుతుందని, వాళ్లు చేసిన త్యాగానికి గుర్తింపుగా త్వరితగతిన వారికి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ద్వారా వీలైనంత త్వరగా ప్యాకేజీ అందజేయాలని కోరారు.






# మృతుల కుటుంబాలను పరామర్శించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*



బోయినిపల్లి మండలం మర్లపేట గ్రామానికి చెందిన నక్క సాయికృష్ణ, గ్రామ బిజెపి బూత్ అధ్యక్షుడు కేశవేణి అంజయ్య తండ్రి పోచయ్య లు మృతి చెందగా మంగళవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే బోడిగ శోభతో కలిసి పరామర్శించి మృతుని చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారికి ధైర్యంగా ఉండమని ఓదార్చారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి బోయినిపల్లి మండలానికి రావడంతో బిజెపి మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి తో పాటు పలువురు శాలువాలతో సన్మానించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నరసింహా చారి, జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి, క్యాతం తిరుపతి రెడ్డి, కొండం శ్రీనివాస్ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, బొంగోని నరేష్, రాజు, గంగాధర్, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రావదు

### -- ఎమ్మెల్యే మక్కాన్ సింగ్



**పాలకుర్తి, ప్రభాత వార్త:** రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్‌సింగ్ మంగళవారం మండలం లోని జయ్యారం ఎస్‌సి బాలుర హాస్టల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన హాస్టల్ వార్డెన్ ను విద్యార్థులకు అందుతున్న పథకాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం అందు తుందా... లేదా అనేది విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలవిడిగా ఉండాలని వారి మనసు నోచ్చుకునే విధంగా వ్యవహరించవద్దని సూచించారు. ఎక్కడి నుండో తల్లిదండ్రులను వదిలిపెట్టి చదువు కోసం వచ్చిన వారిని ప్రేమగా చూడాలని ఆయన సూచించారు. ఇబ్బందులు ఉన్న తనను సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# గుండె వ్యాధులు, బిపిపై కార్మికులకు అవగాహన

**గోదావరిఖని, ప్రభాతవార్త.** సింగరేణి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఏరియా ఆసుపత్రి వైద్య ఆరోగ్య విభాగం డిప్యూటీ సిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో ఓసిపి 5 ప్రాజెక్ట్ ఆఫీస్‌లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు గుండె సంబంధించిన వ్యాధి, బిపి, మధుమేహం వ్యాధి, బిపి యొక్క లక్షణాలు, దుష్ప్రబావాలు, నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.సుమన్, డాక్టర్ కె.భాస్కర్ కాంట్రాక్టు కార్మికులకు అవగాహన కల్పించి, ఇసిజి, బిపి టెస్ట్‌లను నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 120 మంది ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ ఈ సందర్భంగా సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్, గని మెనేజర్ అనిల్ గబాలే, గని సేఫ్టీ అధికారి పొనగోటి శ్రీనివాస్, ప్రాజెక్ట్ కాంట్రాక్టర్ రవీందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.సుమన్, డాక్టర్ కె.భాస్కర్, ఇతర అధికారులు తదితరులున్నారు.

# చందుర్తిలో అభివృద్ధి పనులను ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

## - భారీ స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు

చందుర్తి, ప్రభాతవార్త.

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ మంగళవారం చందుర్తి మండల కేంద్రంలో పర్యటించడంతో పార్టీ శ్రేణులు డప్పు చప్పుళ్లు, డిజె సౌండ్స్ తో భారీ స్వాగతం పలికారు. తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం నుంచి భారీ ఊరేగింపుగా చందుర్తికి చేరుకున్నారు. చందుర్తి మండల కేంద్రంలో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో రూపాయలు 30లక్షల 50వేలతో నిర్మించిన సిసి రహదారులకు మంగళవారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. పార్లమెంట్ ఎన్నికల ముందు సిసి రోడ్ల నిర్మాణానికి ఎంపీ బండి సంజయ్ నిధులు మంజూరు చేశారు. ఈ నిధులతో సిసి రహదారి పనులు పూర్తి చేయగా, వీటిని ప్రారంభించారు. ఎన్నికలప్పుడు రాజకీయాలు ఉంటాయని, ఇప్పుడు రాజకీయాలు అవసరం లేదని అన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు. మంత్రి పర్యటన సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చెన్నమనేని వికాస్ రావు, సిరికొండ శ్రీనివాస్, మార్త సత్తయ్య, అల్లాడి రమేష్, రాకేష్, ప్రతాప రామకృష్ణ, చిర్రం తిరుపతి, పొంచెట్టి రాకేష్, ఆర్డీఓ రాజేశ్వర్, వేములవాడ ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ ప్రదీప్, పంచాయతీ రాజ్ డిఈ పవన్ కుమారి, ఏఈ వెంకటేశ్వర్లు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ప్రజా సేవకు పదవులు శాశ్వతం కాదు

పాలకుర్తి, ప్రభాత వార్త:

ప్రజా సేవకు పదవులు శాశ్వతం కాదని, పదవులు ఎప్పుడు అలంకారం కాకూడదని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులు ఐదు సంవత్సరాల తమ సుదీర్ఘ కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా మండల పరిషత్ మంగళవారం వారికి అభినందన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం ఎంపిడివో శశికళ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు వక్తలు ప్రజాసేవ చేయాలనుకునే వారికి పదవులు ఎప్పుడు శాశ్వతం కాదని, అవి ఉంటేనే సేవ చేయాలని ఆలోచన సరికాదని అన్నారు. నిరంతరం ఆలోచన సరికాదని అన్నారు. నిరంతరం ప్రజా సేవలో ఉంటేనే రాజకీయాల్లో రాణిస్తామని వారు అభిప్రాయపడ్డారు. ఐదు సంవత్సరాల తమ పదవీకాలంలో తాము గ్రామాల అభివృద్ధికి ఎంతో చేశామని సహకరించిన అధికారులకు ఆయా గ్రామాల ప్రజలకు వారు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపిడివో శశికళ ఆధ్వర్యంలో మండలానికి చెందిన అధికారులు మాజీ ఎంపిపి గంగాధర రమేష్, జడ్పిటిసి సంధ్య, వైస్ ఎంపిపి ఎర్ర స్వామి, మాజీ ఎంపిటిసిలు పాత భాగ్యలక్ష్మి, దుర్గం కుమార్, కో ఆప్షన్ సభ్యులు ఎండి. సర్వర్ ను పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో షబ్బీర్ పాషా, ఎంపిడివో కార్యాలయం సిబ్బంది శ్రీనివాస్, సంపత్, వెంకన్న, శ్రీనివాస్, రాజ్ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల రూపురేఖలు మార్చిన ఘనత కేసీఆర్ ది

### -- జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్

పాలకుర్తి, ప్రభాత వార్త:

గ్రామాల రూపురేఖలు మార్చిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే, జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం ఆయన పాలకుర్తి మండలం ఎంపిపిగా బాధ్యతలు నిర్వహించి వైదొలగిన వ్యల్లా అనసూయ రామ్ రెడ్డిని ముంజంపల్లిలోని వారి నివాసంలో సన్మానించారు. ఈ సందర్భంగా కోరుకంటి చందర్ మాట్లాడుతూ... అనసూయ రామిరెడ్డి పాలకుర్తి ఎంపిపిగా మండల అభివృద్ధి కొరకు ఎంతో శ్రమించారని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో గ్రామాలు అభివృద్ధికి చిరునామాగా మారాయని అన్నారు. గ్రామ గ్రామానికి రోడ్లు, వైకుంఠధామాలు, సెగ్రిగేషన్ షెడ్లు, హరితహారం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అందాయని అన్నారు. రైతుల సంక్షేమం కొరకు కేసీఆర్ తీసుకొచ్చిన పథకాలు మరువరాని వని పేర్కొన్నారు. ఈ కోవలోనే అనసూయ రామిరెడ్డి పాలకుర్తి మండలంలోని ప్రతి గ్రామంలో సంక్షేమ పథకాలను అందించారని పేర్కొన్నారు. ఆయన వెంట మండల టిఆర్ఎస్ అధ్యక్షులు ఇంజపూరి నవీన్, పుట్నూర్ మార్కెట్ కమిటి చైర్మన్ అల్లం రాజయ్య, మాజీ సర్పంచులు కోల లత, పొన్నం సాగర్, కొప్పు రాజేశం తదితరులు పాల్గొన్నారు.



## నేడు మూడపల్లిలో పెట్రోల్ బంక్ ప్రారంభం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో బుధవారం చందుర్తి సింగిల్ విండో ఆధ్వర్యంలో నిర్మించిన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ పెట్రోల్ పంప్ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కెడిసిసి చైర్మన్ కొండూరి రవీందర్ రావు చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, వైస్ చైర్మన్ పుల్కం మోహన్ లు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, ప్రజలు తరలి వచ్చి విజయవంతం చేయాలని అన్నారు.



## అభివృద్ధి పనుల నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతి

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలానికి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వేములవాడ నియోజక వర్గ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. చందుర్తి మండల పర్యటనకు వచ్చిన బండి సంజయ్ కు చందుర్తి మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కోసం, అలాగే చందుర్తి నుంచి నర్సింగాపూర్ రోడ్డు నిర్మాణానికి, బండపల్లి నుంచి కిష్టంపేట వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని అన్నారు. చందుర్తి నుంచి మోత్కురావుపేట వరకు మూడు కిలోమీటర్ల రహదారికి అటవీ శాఖ అనుమతులు ఇప్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.



# వేములవాడ వార్త

## అధిక ధరలకు ఎరువుల విక్రయాలు

### -- పట్టించుకోని అధికారులు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని ఎరువుల వ్యాపారులు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తున్న వ్యవసాయ అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు అంటున్నారు. రైతులే దేశానికి వెన్నెముక, అన్నంపెట్టే అన్నదాత



అని, పెట్టుబడికి ఆర్థిక సహాయం అందిస్తున్న రైతు సంక్షేమం కోసం పని చేయాలని పాలక ప్రభుత్వాలు చెబుతున్నప్పటికీ కానీ ఆచరణలో అధికారులు మాత్రం వ్యాపారులకు అండదండలతో నెల నెల మాముళ్ళు తీసుకోవడంతో యూరియా 45 కిలోల సంచికి 265 రూపాయలు విక్రయించాల్సి ఉండగా 300 రూపాయలకు, అదే విధంగా డిఏపి ని కనీస ధర రూ. 1350 అమ్మవలసి ఉండగా రూ. 1380 అమ్మి వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. అంతే కొనుగోలు చేసినట్లు ఎలాంటి నగదు రశీదు బిల్లు ఇవ్వడం లేదని, రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధిక ధరలకు విక్రయించి వారిపై చర్యలు తీసుకోవాలని, వెంటనే ప్రభుత్వ ధర విక్రయించేందుకు చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. వీటి పై మండల వ్యవసాయ అధికారి గణేష్ ను వివరణ కోరగా మా వద్ద ఎలాంటి ధరల పట్టికలుండవు, ఎవరు పంపరని కొట్టి పారేశారు.

## ఘనంగా నాయి బ్రాహ్మణుల బోనాల పండుగ

వేములవాడ, ప్రభాతవార్త.

నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం బద్ది పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా సాగరం వెంకటస్వామి మాట్లాడుతూ అందరినీ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో బద్ది పోచమ్మ అమ్మవారు చూడాలని ఆకాంక్షించారు. సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆ అమ్మవారిని వేడుకున్నారు. నాయి బ్రహ్మణ కులస్తుల వృత్తిపై జీవించే వారు ఎక్కువ ఉంటారు కాబట్టి వారికి వృత్తిలో ఇంకా వారికి బలం చేకూర్చేటట్టు చూడాలని ఆ అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, నాయిబ్రహ్మణ సంఘం నాయకులు ఉన్నారు.



## లోకే సోదరులచే విద్యార్థులకు బెల్టులు,పెన్నులు పంపిణీ

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులకు మంగళవారం లోకే సోదరులు లోకే మనోహర్, లోకే శరత్‌లు బెల్టులు, పెన్నులను పంపిణీ చేశారు. దివంగత లోకే రాము జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వ బాలుర పాఠశాలలోని విద్యార్థులందరికి



పెన్నులు, బెల్టులతో పాటు ఇతర ఉపయోగకరమైన వస్తువులు అందజేశారు. లోకే జ్ఞాపకార్థం వారి సోదరులు లోకే మనోహర్, లోకే శరత్‌లు పలు సేవాకార్యక్రమాలను చేపట్టుతున్నారు. పేదవిద్యార్థులకు సహాయం చేయటంతో పాటు ఆసుపత్రుల్లో ఉన్నవారికి సహకారం చేయటంతో పాటు కరోనా సమయంలో అనేక మందికి అండగా నిలిచారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోసం శ్రీనివాస్ మాట్లాడుతూ లోకే మనోహర్, లోకే శరత్ లాంటి దాతల సహకారంతో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కలుగుతున్నాయని అన్నారు. వీరి ఉదారస్వభావానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు టక్కెగారి రాధాకృష్ణ, సీనియర్ జర్నలిస్టు మహావాది సతీష్‌కుమార్, ఉపాధ్యాయులు వనిత, ఉమ, శంకర్, సుమలత, శ్రీనివాస్, శారద, నందు, కె. శ్రీనివాస్, రాజేందర్, మాధురి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్‌ను సన్మానించిన కిసాన్‌సెల్ చైర్మన్

మంథని - ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డిని మంగళవారం పెద్దపల్లి జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి సన్మానించారు. హైదరాబాద్‌లో కిసాన్ జిల్లా చైర్మన్ల సమావేశంలో



పాల్గొన్న రాష్ట్ర కిసాన్‌సెల్ చైర్మన్ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డిని ఆయన శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర కిసాన్‌సెల్ చైర్మన్‌గా ఉన్న అన్వేష్‌రెడ్డి రైతుల కోసం గత5సంవత్సరాలుగా చేస్తున్న పోరాటాన్ని అదేవిధంగా పార్టీకోసం చేస్తున్న కృషిని గుర్తించిన కాంగ్రెస్ అధిష్టానం రైతులకు ప్రధానంగా ఉపయోగపడే విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమించటం సంతోషకరమన్నారు. రాష్ట్రంలోని రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించే విధంగా విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కృషిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ఆజీంఖాన్, బండారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ విజన్ ద్వార 36మందికి ఉచిత కంటి ఆపరేషన్లు

మంథని - ప్రభాతవార్త

మంథని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 36మందికి లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షుడు పూదరి దత్తాగౌడ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ల కోసం రేకుర్తి కంటి ఆసుపత్రికి మంగళవారం తరలించారు. కంటి ఆపరేషన్లు చేయించుకుంటున్న వారికి ఉచిత రవాణాతో పాటు భోజన వసతి కల్పించినట్లు ఆయన తెలిపారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 3200 చార్టర్డ్ రేకుర్తి కంటి ఆసుపత్రి వైస్ చైర్మన్ లయన్ చిదురాల సురేష్ సహకారంతో వీరికి ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్న దత్తాగౌడ్ తెలిపారు. ఈ సందర్భం గా రేకుంటి కంటి ఆసుపత్రి వైస్ చైర్మన్ చిదురాల సురేష్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

### -- ఏసిపి శ్రీనివాస్ జీ

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలో మంగళవారం వాహనదారులపై పోలీసులు కొరడా ఝులిపించారు. జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో ఉదయం జమ్మికుంట పోలీస్ సిబ్బంది తనిఖీలు చేపట్టి నెంబర్ ప్లేట్ లేని వాహనాలను అలాగే



మైనర్లు నడిపిన వాహనాలతో పాటు ట్రిపుల్ రైడ్ చేసిన వాహన దారులను గుర్తించి పోలీస్ స్టేషన్ కు తరలించారు. 53 ద్విచక్ర వాహనాలను పోలీసులు తనిఖీల్లో పట్టుకొని స్టేషన్ కు తరలించగా హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి శ్రీనివాస్ జీ వాహనదారులతో మాట్లాడుతూ.... వాహనదారులు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్ లేని వాహనాలను నడపరాదని, హెల్మెట్ ధరించి సరైన పత్రాలను వెంట తీసుకొని ఉంచుకోని వాహనాలు నడపాలని, చిన్నపిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వకూడదని వాహనదారులను హెచ్చరించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను నడిపితే ఎవరినైనా ఉపేక్షించేది లేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ వరంగంటి రవి, ఎస్ఐ రాజేష్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## శ్రీకాంత్ రెడ్డి భూమి సమస్యలపై రికార్డులను పరిశీలించాలి

### -- సిఐ సుబ్బారెడ్డి

ఓదెల, ప్రభాత వార్త:

శ్రీకాంత్ రెడ్డి భూమి సమస్యల రికార్డులను పరిశీలించాలని తహశీల్దార్ ను సిఐ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఓదెల మండలంలోని జీలకుంట గ్రామంలో ఇటీవల వంగల శ్రీకాంత్ రెడ్డి భూ సమస్యపై మనస్థాపానికి గురై ఉరి వేసుకొని చనిపోయిన విషయం అందరికి తెలిసిందే. అతని భూమి అక్రమణకు గురి అయిందని, అతను పలుమార్లు అధికారులకు తెలిపారని, గ్రామస్తుల సమాచారం అతని భూమి సమస్య పై మంగళవారం తహశీల్దార్ కార్యాలయం వరకు వచ్చిన సుల్తానాబాద్ సిఐ భాస్కర్ రెడ్డి తహశీల్దార్ బి. యాకయ్యను భూమి సమస్యలపై భూ రికార్డులను పూర్వపరాలను పరిశీలించి, వాటి వివరాలను తహశీల్దార్ ను అడిగి తెలుసుకున్నారు. సిఐ వెంట పోత్కపల్లి ఎస్ఐ జి. అశోక్ రెడ్డి ఉన్నారు.




మంథని వార్త



## విధుల పట్ల నిర్లక్ష్యం వహించ వద్దు

### - ముత్తారం ఎంపిడిఓ లలిత

### - సీజనల్ వ్యాధులు, పారిశుద్ధ్యం, వన మహోత్సవంపై సమీక్ష

ముత్తారం, ప్రభాతవార్త.

విధుల పట్ల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం వహించవద్దని ముత్తారం ఎంపిడిఓ లలిత సూచించారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ లలిత గ్రామ ప్రత్యేక



అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బందితో సీజనల్ వ్యాధులు, పారిశుద్ధ్యం, వన మహోత్సవంపై మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ముత్తారం మండలంలోని అన్ని గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వన మహోత్సవం కార్యక్రమాన్ని వంద శాతం విజయవంతం చేయాలని, వన మహోత్సవంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా చూడాలని వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ వేణు మాధవ్, గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేకు వినతి

మల్యాల, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ఎన్నో ఉద్యమాలు చేపట్టిన ఉద్యమకారులకు గుర్తింపు ఇచ్చి న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల నాయకులు జవాజి శంకర్ కోరారు. మంగళవారం ఆయన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని కలిసి తెలంగాణ ఆవిర్భావం కోసం కష్టపడ్డ తమకు గుర్తించి 250 చదరపు గజాల స్థలాన్ని కేటాయించి ప్రతినెల 20వేల పెన్షన్ ఇవ్వాలని ఈ విషయాన్ని సిఎం దృష్టికి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కోరారు.

## నూతన వేములవాడ ఏఎస్‌పికి సన్మానం

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామం వేములవాడ సబ్ డివిజన్ ఏఎస్పి గా బాధ్యతలు స్వీకరించిన శేషాద్రి రెడ్డిని మంగళవారం బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామానికి చెందిన సింగిరెడ్డి బాలమల్లు, ఆవుల లక్ష్మణ్, ఏఎస్పి శేషాద్రి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



## యువత సన్మార్గంలో నడవాలి

### - క్రీడా రంగంలో బంగారు భవిష్యత్

### - ముస్తాబాద్ ఎస్ఐ కే.శేఖర్ రెడ్డి

ముస్తాబాద్, ప్రభాతవార్త.

చెడు వ్యసనాలకు బానిసలుగా మారి బంగారు భవిష్యత్‌ను చిత్తు చేసుకోకుండా యువత సన్మార్గంలో నడవాలని ముస్తాబాద్ ఎస్ఐ కే.శేఖర్ రెడ్డి సూచించారు. ముస్తాబాద్ మండల కేంద్రంలో దోస్తీ మీట్ జిల్లా స్థాయి



వాలీబాల్, కబడ్డీ పోటీల్లో భాగంగా ముస్తాబాద్ మండల క్రీడాకారులకు ఎస్ఐ కే.శేఖర్ రెడ్డి వాలీబాల్ కిట్లను మంగళవారం అందజేశారు. జిల్లా స్థాయిలో ఈ నెల 12న జరుగబోయే ఫైనల్ మ్యాచ్‌లో పాల్గొని ముస్తాబాద్‌కు మొదటి బహుమతి, ద్వితీయయ బహుమతి, మంచి పేరుకు రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కే.శేఖర్ రెడ్డి మాట్లాడుతూ యువత చెడు దారి పట్టకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో జిల్లా పోలీసు శాఖ యువతకు క్రీడా పోటీలను నిర్వహిస్తుందని అన్నారు. యువత క్రీడా రంగంలో దృష్టి పెడితే బంగారు భవిష్యత్ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్, కొండం రాజిరెడ్డి, వుచ్చిడి బాల్ రెడ్డి, కోల కృష్ణ, మిరుదొడ్డి భాను, రంజాన్ నరేష్, కానిస్టేబుల్ రాజశేఖర్, కుమార్ తదితరులున్నారు.

## రేపు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి సబ్ డివిజన్ పరిధిలోని తంగళ్ళపల్లి, ఇల్లంతకుంట మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి సిరిసిల్ల విద్యుత్ సహకార సంస్థ (సిఇఎస్ఎస్) ఆధ్వర్యంలో సమస్యల పరిష్కార వేదికను తంగళ్ళపల్లి రైతే వేదికలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించడం జరుగుతుందని సిఇఎస్ఎస్ మెనేజింగ్ డైరెక్టర్ ఎల్.శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సిజిఆర్ఎఫ్ 2 నిజామాబాద్ చైర్మన్ ఎస్.రామకృష్ణ హాజరవుతారని తెలిపారు. విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికకు సంబంధిత మండలాల విద్యుత్ వినియోగదారులు హాజరై సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఇడిగా బాధ్యతలు స్వీకరించిన డి.స్వప్నను జిల్లా మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, బిఆర్ఎస్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆమెకు ఈ సందర్భంగా శాలువా కప్పి, పూలబొకే అందజేసి సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంకని రంజిత్, సిలివేరి చిరంజీవి, గుండు ప్రేమ్‌కుమార్, బూర తిరుపతి, మునిగే రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్‌ను సత్కరించిన జిల్లా ఫిషరీస్ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్‌గా నియమితులైన మెట్టు సాయి



కుమార్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ ఫిషరీస్ ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మెట్టు సాయి కుమార్ ఫిషరీస్ చైర్మన్‌గా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ బండి మల్లేశం తదితరులున్నారు.

## కాంగ్రెస్ నేతల వినూత్న నిరసన

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు వినూత్న నిరసన చేపట్టారు. దుబ్బాక రోడ్డును మంజూరు చేసి, పనులు ప్రారంభించక శిలాఫలకం కట్టించగా, అక్కడ కాంగ్రెస్ నాయకులు దీటి నర్సింలు, సారుగు రాకేష్ కెటిఆర్ చిత్ర పటానికి పువ్వులు చల్లి కొబ్బరికాయ కొట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ కార్యకర్తలు చేసిన ఆరోపణలను వ్యతిరేకించారు.



దుబ్బాక రోడ్డు ముస్తాబాద్ నుంచి మోయినికుంట వరకు 14 కోట్లతో రోడ్డు నిర్మాణం కోంస మాజీ మంత్రి కెటిఆర్ సాంక్షన్ చేసి, ఆ పనులను గాలికి వదిలేసి మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదునాం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పోతుగల్ రోడ్డ కోసం ధర్నాలు చేశామని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని నిరసనలు చేపట్టామని, అప్పుడు తమపై అక్రమ కేసులు పెట్టారు కానీ ఇంత వరకు డిగ్రీ కాలేజీ తేలేని అసమర్ధుడు మాజీ మంత్రి కెటిఆర్ అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సారుగు రాకేష్, సద్ది మధుసూదన్ రెడ్డి, వెంకటేష్, ప్రశాంత్, బన్నీ తదితరులున్నారు.

## 75 రోజుల పాటు ఉచిత కోచింగ్

ముస్తాబాద్, ప్రభాతవార్త.

టిజి బిసి స్టడీ సర్కిల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో టిజిపిఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని టిజి బిసి స్టడీ సర్కిల్ హైదరాబాద్, ఖమ్మంలో ఈ నెల 22 నుంచి 75 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని బిసి స్టడీ సర్కిల్ రాజన్న సిరిసిల్ల డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి తెలిపారు. కోచింగ్ వ్యవధిలో ప్రతి అభ్యర్థికి నెలకు 5వేల రూపాయల స్టైఫండ్ మంజూరు చేయబడుతుందని తెలిపారు. గ్రూప్ 1 మైన్స్‌కి అర్హత సాధించిన అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఆన్‌లైన్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.టిజిబిసిస్టడీసర్కిల్.సిజిజి.జిఓవి.ఇన్ ద్వారా ఈ నెల 10 నుంచి 19 వరకు సమర్పించాలని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 5 లక్షల లోపు ఉండాలని, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఎంపిక ఉంటుందని, మరింత సమాచారం కోసం 040-24071178 నెంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.

## నేడు మల్యాల మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం కొండగట్టు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించడం పనులు నిర్వహిస్తున్నందున బుధవారం అంతరాయం కలుగుతుందని మల్యాల విద్యుత్ సబ్ డివిజనల్ అధికారి బాలలింగం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, దీని వలన తాటిపల్లి సబ్ స్టేషన్ పరిధిలో తాటిపల్లి, లంబాడిపల్లి గ్రామాలతో పాటు కొండగట్టు సబ్ స్టేషన్ పరిధిలో కొండగట్టు, బలవంతపూర్ గ్రామాలలో కూడా విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతున్నందున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## కేకే క్యాపిటల్స్ ఇన్వెస్ట్మెంట్స్ అధినేతకు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.

వ్యాపారవేత్త స్ఫూర్తి అవార్డు అందుకున్న కేకే క్యాపిటల్స్ ఇన్వెస్ట్మెంట్స్ అధినేత కోట కుమార్‌ను సామాజిక స్వచ్ఛంద సేవకులు, దళిత రత్న డాక్టర్



దేవి లక్ష్మినర్సయ్య, రాదండి శ్రీనివాస్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, స్వీట్ తినిపించి అభినందనలు తెలిపారు. కోట కుమార్ అక్షర స్కూల్ స్థాపించి చాలా మంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించడం, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం, హాస్పటల్స్‌లో ఉన్న వారికి తన వంతు సహాయం అందించడం, ఇలా అనే కార్యక్రమాలు చేసినందుకు ఆయనను అభినందిస్తూ సేవా భావంతో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

## డిమాండ్స్ డే కరపత్రం ఆవిష్కరణ

పెద్దపల్లి, ప్రభాతవార్త.

డిమాండ్స్ డేను విజయవంతం చేయాలని పెద్దపల్లి జూనియర్ కళాశాల ఆవరణలో సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రాలను మంగళవారం



ఆవిష్కరించారు. ఈసందర్భంగా సిఐటియు పెద్దపల్లి మున్సిపల్ కార్యదర్శి బొంకూరి సాగర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కార్మికుల వేతనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, ఆంధ్రప్రదేశ్‌లో ఇస్తున్నట్లుగా తెలంగాణలో కనీసం 26వేల వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు సుద్దాల సతీష్, చింతల మరియా, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## అనాధాశ్రమంలో ఘనంగా మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని స్పందన అనాధాశరణాలయంలో మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకుడు, సామాజిక ఉద్యమ కార్యకర్త అంబాల రజనీకాంత్ తెలంగాణ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) జన్మదినాన్ని పురస్కరించుకోని స్థానిక స్పందన అనాధ శరణాలయంలో పిల్లలతో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఫ్రూట్స్, బ్రేడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మ్యాకమల్ల రత్నం, సీనియర్ జర్నలిస్ట్ రమేష్ బాబు, రాకేష్, సాయి, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ రహిత జిల్లాగా తయారు చేద్దాం



- యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి - కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్,ప్రభాతవార్త:** అధికారులు, ప్రజలు అందరం కలిసి డ్రగ్స్ అనే మహమ్మారిని జిల్లా నుంచి తరిమికొడదామని, కరీంనగర్‌ను డ్రగ్స్ రమిత జిల్లాగా తయారు చేద్దామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో డ్రగ్స్ నియంత్రణపై ఎక్సైజ్ శాఖ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. యువత డ్రగ్స్, ఆల్కహాల్ ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. వ్యసనాల బారిన పడి యువత ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. సమస్య మన దాకా వస్తే గాని తెలియనది, సమస్యను మొగ్గలోనే తుంచేస్తే పరిష్కారం లభిస్తుందని తెలిపారు. యువత వాటి బారిన పడకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జీవితాలను నాశనం చేసుకున్న తర్వాత అప్పుడు ఏం చర్యలు తీసుకున్న లాభం ఉండదని పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయి నియంత్రణకు అసలు మూలాల నుంచి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. డ్రగ్స్, గంజాయి బారిన విద్యార్థులు పడకుండా అవగాహన కల్పించేందుకు జిల్లాలో అన్ని విద్యాసంస్థల్లో కాన్షియస్ క్లబ్‌లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇందులో ప్రతి క్లబ్‌లో ఇద్దరు ఉపాధ్యాయులు, వాలంటీర్లు, విద్యార్థులు ఉంటారని పేర్కొన్నారు. వీరంతా చెడు వ్యసనాల బారిన పడకుండా విద్యార్థులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. జూలై నెల ఆఖరి వరకు అన్ని విద్యాసంస్థలు, హాస్టల్‌లల్లో కాన్షియస్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.



సీఎం రేవంత్ రెడ్డి డ్రగ్స్ మాఫియా నియంత్రణకు కటిన చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. డ్రగ్స్, గంజాయి కొనుగోలు చేసినా విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నాన్ బెయిలబుల్ కేసులతో పాటు జైలు శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు. వీటిపై విస్తృతంగా అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారని, వారికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి వ్యక్తికి జీవితమనది ఒకేసారి వస్తుందని గుర్తు ఎరగాలని పేర్కొన్నారు. చెడు మార్గంలో పయనిస్తూ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. జిల్లాలో డ్రగ్స్, గంజాయి ఎవరైనా విక్రయించినా, కొనుగోలు చేసిన వారు ఎక్సైజ్‌తో పాటు అధికారులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. ఏమైనా వివరాలు తెలిస్తే కరీంనగర్‌లోని కంట్రోల్ రూమ్ 8019263862, టీజీఎన్ ఏబీ నంబర్ 8712671111కు సమాచారం ఇవ్వాలని కోరారు. లక్ష్య సాధనకు విద్యార్థులు కఠోరంగా శ్రమించాలని సూచించారు. అనంతరం విద్యాసంస్థల్లో ఏర్పాటు చేయనున్న కాన్షియస్ క్లబ్బులను సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాసరావు, జిల్లా వైద్యాధికారి సుజాత, సంక్షేమ అధికారి సరస్వతి, వ్యవసాయ అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అచ్చిరాని.. ప్రభుత్వ క్యాంపు ఆఫీస్

- అందులో అడుగుపెట్టడానికి

వెనుకడుగు వేస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్.. మళ్లీ మరమ్మత్తులు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** సృష్టిలో వేదాలు, పురాణాలు, జ్యోతిష్య శాస్త్రాలు, అన్ని మానవ జీవితాలతో మమేకమై ఉన్నాయి. భగవంతుడు ఉన్నాడని నమ్మినప్పుడు, వాస్తు శాస్త్రానికి కూడా ఆధునిక సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నారు. ఆక్షరాల ఇక్కడ అదే జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో రెండోవ సారి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2018లో 119 నియోజకవర్గాలలో శాసనసభ్యులు ప్రజలకు అందుబాటులో ఉండి, వారి యోగక్షేమాలు తెలుసుకోవడానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి, నియోజకవర్గ కేంద్రాలలో ప్రభుత్వ క్యాంపు ఆఫీసులను నిర్మాణం చేపట్టింది. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం ప్రభుత్వ క్యాంపు కార్యాలయాన్ని పట్టణానికి కిలో మీటర్ దూరంలో ఉన్న కేసీ క్యాంపు ఆవరణలో సర్వంగా సుందరంగా 2018లోనే అప్పటి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హోదాలో ఈటల రాజేందర్ క్యాంపు కార్యాలయం నిర్మింపజేసారు. 2019-20 చివరి అంకంలో ఈటల రాజేందర్ వేద బ్రాహ్మణుల సూచనలు, ఆయన వెంట ఉండే నమ్మకస్తుల సూచనలు తుంగలో తొక్కి తనదైన నాస్తిక భావాలతో ఆరోజుల్లో క్యాంపు ఆఫీసులో అడుగుపెట్టారు. ఆనాటి నుండి ఈటల రాజేందర్‌కు ఆ క్యాంపు కార్యాలయం ఆచ్చిరాలేదని, నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు నేటికి కోడైకూస్తున్నారు. క్యాంపు కార్యాలయంలో వాస్తుదోషాలు ఉన్నట్లు హుజురాబాద్ ప్రాంతానికి చెందిన వేద పండితులు ఆ రోజుల్లో పలు సూచనలు చేయడంతో ఇక్కడి బ్రాహ్మణులను విశ్వసించని ఈటల రాజేందర్, హైద్రాబాద్ నుండి బ్రాహ్మణ పండితులను తీసుకువచ్చి క్యాంపు కార్యాలయాన్ని నిశితంగా వారితో పరిశీలించారు. అక్కడి బ్రాహ్మణులు, ఇక్కడి హుజురాబాద్ బ్రాహ్మణులు చెప్పింది ఒకటే.. ఫలాన, ఫలాన మార్పులు, చేర్పులు చేసి, హోమాలు నిర్వహించి, శుభముహూర్తంలో అడుగుపెట్టాలని ఆనాడే వాస్తు పండితులు ఈటలకు వివరించినట్లు తెలిసింది. ఒకవేళ చేయక, అందులో గృహప్రవేశం చేస్తే, రాజకీయ సంక్షోభాలు ఏర్పాడుతాయని, అడుగడుగున ఆటంకాలు ఏర్పడుతాయని చెప్పినప్పటికి వారి మాటలను ఈటల పెడచెవిన పెట్టడంతో 2021లో రాజకీయంగా ఈటల విషయంలో సంక్షోభం ఏర్పడింది.. మంత్రి పదవి ఊడిపోయింది.. బిఆర్ఎస్ పార్టీ నుండి బయటకు రావడం జరిగింది.. ఆ వెంటనే ఇదే ప్రభుత్వ క్యాంపు కార్యాలయాన్ని ఖాళీ చేసి, హుజురాబాద్ విద్యానగర్‌లో ఉన్న ఒక ప్రైవేట్ భవనంలోకి ఈటల మారాడు. ఆనాడు ప్రభుత్వంతో బిజెపి అభ్యర్థిగా పోరాటం చేసి, ఎన్ని శక్తులు అడ్డుపడ్డ 2021 ఆక్టోబర్ 30న గెలుపొందాడు. ఆ తదుపరి బిజెపి ఎమ్మెల్యేగా తిరిగి అదే క్యాంపు కార్యాలయంలో ఈటల రాజేందర్ అడుగు పెట్టి ఉత్తరం ద్వారం గేటు, తూర్పు ద్వారం గేటు మార్పులు, చేర్పులు చేసి, అదే ప్రభుత్వ క్యాంపు ఆఫీసు నుండి రెండున్నర సంవత్సరాల పాటు బిజెపి ఎమ్మెల్యేగా పాలన కొనసాగించినప్పటికి లోపల వాస్తు మార్పులు, చేర్పులు జరగకపోవడంతో అనేక రాజకీయ ఒడదుడుకులకు గుర్రై, ఏడు మాసాల క్రితం నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో బిజెపి అభ్యర్థిగా ఈటల రాజేందర్ ఈ కార్యాలయం నుండే ప్రచార పర్వం కార్యక్రమాలు కొనసాగించాడు. బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి విద్యానగర్‌లో 2021లో ఈటల



రాజేందర్‌కు అచ్చొచ్చిన ప్రైవేట్ ఇంటిలో మకాం వేసి, కౌశిక్‌రెడ్డి చేసిన ప్రచారానికి నియోజకవర్గ నలుమూలాల నుండి అన్ని వర్గాల ప్రజలు ఆధారణ చూపారు. ఈటల రాజేందర్ బిజెపి అభ్యర్థిగా గెలుస్తున్నాడని, సర్వే సంస్థలన్ని ఏకదాటిగా చెప్పిన ఈటల రాజేందర్ ఓటమిపాలు కాగ, పాడి కౌశిక్‌రెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థిగా 17వేల పై చిలుకు ఓట్ల మెజార్టీతో విజయదుందిబి మోగించాడు. ఈ ఇద్దరి అభ్యర్థుల విషయంలో వాస్తుశాస్త్రం కౌశిక్‌రెడ్డికి అచ్చిరాగ, క్యాంపు ఆఫీసులో ఉన్న ఈటల రాజేందర్‌కు అచ్చిరాలేదని నియోజకవర్గంలో చర్చోపచర్చలు జరుగుతున్నాయి. దీనికి తోడు కౌశిక్‌రెడ్డి బ్రాహ్మణుల సూచనల మేరకు హోమాలు, యాగాలు చేసి, బ్రాహ్మణులు చెప్పిన ముహూర్తంలో ప్రచారం ప్రారంభించాడు. ఈటల రాజేందర్ బ్రాహ్మణుల సూచనలు పాటించకపోవడం వల్లనే రాజయోగం కోల్పోయాడని బ్రాహ్మణులే చెబుతున్నారు.

**క్యాంపు ఆఫీసులో అడుగుపెట్టాలంటే.. ఎమ్మెల్యే కౌశిక్ జంకుతున్నాడు.. ?**

కోట్లాది రూపాయల వ్యయంతో హుజురాబాద్‌లో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు కార్యాలయం రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా ప్రత్యేక తరహాలో ఉంది. నాలుగు రోజుల క్రితం ఆ క్యాంపు కార్యాలయంలోకి ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి హుజురాబాద్ ప్రాంతానికి చెందిన ఒక వేద బ్రాహ్మణుడుని తీసుకువెళ్లి కార్యాలయాన్ని పరిశీలించినట్లు తెలిసింది. ఆ బ్రాహ్మణుడు కార్యాలయంలో కొన్ని దిక్కుల మార్పులు, మరికొన్ని దిక్కుల చేర్పులు చేయాలని, కౌశిక్‌రెడ్డికి, నియోజకవర్గ ప్రజలకు అచ్చొచ్చే రంగులను వెయ్యాలని, పలు హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించాలని పండితులు సూచించినట్లు తెలిసింది. ఈ క్యాంపు కార్యాలయానికి అన్ని కార్యక్రమాలు పూర్తి చేయడానికి మరో 3-4 మాసాలు పడుతుందని భావించిన, అచ్చిరాని ఈ క్యాంపు కార్యాలయంలో అడుగుపెట్టాలంటే ఎమ్మెల్యే కౌశిక్ వెనుకడుగులు వేస్తున్నట్లు తెలుస్తుంది. గత నాలుగు రోజులుగా ఈ క్యాంపు కార్యాలయంలో ఈశాన్య మూలకు బరువుగా ఉన్న పోర్టు కోలాను భవన కార్మికులు తొలగిస్తున్నారు. ఇప్పటికైన ఈ క్యాంపు కార్యాలయంలో కౌశిక్‌రెడ్డి అడుగుపెడుతాడో.. లేదో.. చెప్పలేని పరిస్థితులు దాపరించాయి. అప్పట్లో ఈటల రాజేందర్ క్యాంపు కార్యాలయాన్ని మార్పులు, చేర్పులు చేసిన, ఏడు మాసాల క్రితం ఎమ్మెల్యేగా గెలిచిన పాడి కౌశిక్‌రెడ్డి మళ్లీ మార్పులు చేయడాన్ని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు పలు చోట్ల కూల్చివేతలు జరిపడం, వాస్తుప్రకారం మరమ్మత్తులు చేసే అధికారం.. శాసనసభ్యునికి ఉందా..? అంటూ ప్రభుత్వ శాఖల ఎఈలు, డిఈలు, ఎస్‌సిలను ప్రభుత్వ అదికారులను మంగళవారం సాయంత్రం వాకబు చేసినట్లు ప్రభాతవార్తకు విశ్వసనీయంగా తెలిసింది.

## భారీ బందోబస్తు మధ్య బండి పర్యటన



**చందుర్తి, ప్రభాతవార్త:** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన బండి సంజయ్ కుమార్ మొదటిసారిగా చందుర్తి మండల కేంద్రానికి విచ్చేయగా, పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, వేములవాడ ఎసిపి శేషాద్రిని రెడ్డి ఆధ్వర్యంలో చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, చందుర్తి ఎస్ఐ శ్రీకాంత్, రుద్రంగి ఎస్ఐ అశోక్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కేంద్ర హోం శాఖ మంత్రి బండి సంజయ్‌కు కేంద్ర బలగాల పోలీసులు ప్రత్యేక రక్షణ కవచంగా నిలిచారు. మంత్రి పర్యటన ముగిసేంత వరకు పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## డ్రగ్స్ విక్రయించిన వినియోగించిన కఠిన చర్యలు

డ్రగ్స్, గంజాయి నివారణలో యువత భాగస్వాములు కావాలి

గంజాయి రహిత జిల్లాగా మార్చడమే మా లక్ష్యం

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఎవరైనా డ్రగ్స్ విక్రయించిన వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సమాజం నుంచి యువత మంచిని మాత్రమే నేర్చుకోవాలని చెడు వ్యసనాలు, అలావాట్లపై, ఆకర్షితులై జీవితాలు నాశనం చేసుకోకూడదని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాలపై అవగాహన చేయడంతో పాటు వినియోగించడం వల్ల కలిగే నష్టాలపై యువతకు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు దిశా నిర్దేశం చేసే కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరుకావడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువత విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచిగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. మత్తు బానిసలై క్రైమ్ చేసే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం కూడా రాదని నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రాఫిక్ సబ్ స్టాన్స్ యాక్ట్ ప్రకారం శిక్షార్హులు అవుతారని అన్నారు. చట్టాలు బలంగా ఉన్నాయని తర్వాత బాధపడి లాభం లేదని అన్నారు. అనుకోకుండా ఏదైనా క్రైం చేసినట్లయితే ఎలాంటి ఉద్యోగం కూడా రాదని నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రాపిక్ సబ్ స్టాన్స్ యాక్ట్ ప్రకారం శిక్షార్హులు అవుతారని అన్నారు. చట్టాలు బలంగా ఉన్నాయని తర్వాత బాధపడి లాభం లేదని అన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల నడవడికను, అలవాట్లను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి గురించిన సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు గాని డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు. సైబర్‌కు పాల్పడితే 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలని అన్నారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే దుష్పరిణామాలు గురించి విద్యార్థులకు వీడియోల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. డ్రగ్స్ నివారణలో యువత యొక్క పాత్రపై ఎస్పీ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన విద్యార్థిని, విద్యార్థులకు ఎస్పీ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, కళాశాల ప్రిన్సిపల్ రాజేంధర్, ఉపాద్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# రాజలింగంపేట్ రత్నాలపల్లెలో ఘనంగా సీత్ల పండుగ వేడుకలు

భీమారం,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా భీమారం మండలం రాజలింగంపేట రత్నాలపల్లె గ్రామంలో సీత్ల పండుగను బంజారా ప్రజలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రపంచం మొత్తంలో బంజారా కల్చర్ ప్రత్యేకమైనదని ఈ యొక్క పండుగ గురించి తెలుపుతూ ప్రతి ఏడాది ఆషాఢ మాసంలో మంగళవారం రోజు



మాత్రమే ఈ వేడుకను జరుపుకుంటారని ప్రతి తండా పొలిమేరాల్లో సీత్ల భవానీ నెలకొల్పుతారు అని ఆదేవిదంగా మేరా మాతళ్ల కేంకాళి హిగ్బద్వాళంగర్, మంత్రల్ దేవతలు ఉంటారు అని అమ్మ వాళ్లకు ఎదురుగా లుంకాడియాను ప్రతిష్టిస్తారు అని తెలిపారు. బంజారా పండుగలు అన్ని కూడా ప్రకృతితో ముడిపడి ఉంటాయని వర్షం జల్లులు కురిసిన తరువాత విత్తనాలు నాటి ఈ యొక్క పండుగను జరుపుకుంటారని ఈ యొక్క పండుగ అంగరంగ వైభవంగా ఎంతో కనుల పండుగ ఉంటుందని తెలిపారు. బెల్లంతో నైవేద్యాలు అమ్మవారికి పెడతారు. అటవి సంపద పెరగాలని గిరిజన ప్రజలు ఈ సందర్భంగా మొక్కుతారని రోగాల బారిన పడకుండా ప్రజలంతా సుఖ క్షేమంగా ఉండాలని మొక్కులు చెల్లించుకుంటారు. ఈ కార్యక్రమంలో గుగ్గులోతు మధు, గుగ్గులోతు వెంకటేష్, గుగ్గులోతు దేవేందర్, చిన్న గంగారాం, మోతీలాల్, రెడ్డి నాయక్, లక్ష్మిరాజం, పెద్ద గంగారాం, గుగ్గులోతు పురుషోత్తం, గుగ్గులోతు దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా జగన్నాథ స్వామి కళ్యాణ మహోత్సవం

సారంగాపూర్,ప్రభాతవార్త :

సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామంలోని ఈశాన్య భాగంలో జగన్నాథ స్వామి గుట్టగా పిలువబడే కొండపైన స్వయంభుగా వెలసినటువంటి శ్రీ భూదేవి నీలాదేవి సమేత జగన్నాథ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు జాతర సందర్భంగా స్వస్తిశ్రీ కోదినామ సంవత్సర ఆషాఢ మాస శుద్ధ ప్రతిపద మంగళవారం ఉదయం 10.30 నిమిషాలకు



శ్రీజగన్నాథ స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణం సందర్భంగా స్థానిక విబిజియార్ పాఠశాల విద్యార్థినిలు, దీటి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమం భక్తులకు ఎంతగానో మైమరిపించే విధంగా ఆకట్టుకున్నాయి. జోగినిపెల్లి రాజేశం లక్ష్మి దంపతులు ఆధ్వర్యంలో అన్న ప్రసాదాన్ని కార్యక్రమం ఎంతగానో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు ,రామచార్యులు ,కలకుంట్ల రామాచార్యులు, చక్రపాణి రఘునాథాచార్యులు, సంపత్‌కుమా రాచార్యులు ,అధిశేషాచార్యులు, నాయకులు జయలక్ష్మారెడ్డి, మేడిపల్లి మనోహర్‌రెడ్డి, లావణ్యగంగాధర్, రాథోడ్, ఎర్ర నారాయణ, యాసాల మల్లికార్జున్, ఉమ్మడి రేచపల్లి, గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు సోకకుండా తగిన చర్యలు తీసుకోవాలి

ధర్మపురి,ప్రభాతవార్త :

వర్షాకాలంలో సాధారణంగా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతాయని సీజనల్ వ్యాప్తి చెందక ముందే ముందు జాగ్రత్తగా తగిన చర్యలు



తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి అధికారులకు, సిబ్బందికి సూచించారు. సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇండ్లలో కుండీలు, టైర్లు లేదా ఎయిర్ కూలర్‌లలో నీరు నిల్వ లేకుండా చూసేలా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. రోడ్లపై నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని మురికి కాలువలపై బ్లీచింగ్ పౌడర్ వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ ఇందారపు రామన్న, మేనేజర్ గంగాధర్, సానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్, వార్డు కౌన్సిలర్ అయ్యోరి వేణుగోపాల్, ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి నల్లనేలను హరితవనాలుగా మార్చుకుందాం

## -ఆర్జీ-3 జీఎం

రామగిరి-ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి, సింగరేణి నల్లనేలను హరిత వనాలుగా మార్చుకుందాం అని ఆర్జీ-3 జీఎం ఎన్ సుధాకర్ రావు అన్నారు. రామగుండం-3 ఏరియాలోని ఓసిపి-2 ఉపరితల గని ఓబి డంపు పై మంగళవారం నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ఆర్జీ-3 జీఎం ఎన్ సుధాకర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు, ఉద్యోగులు కలిసి సుమారు 600 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ పర్యావరణాన్ని పరిరక్షించడానికి ఎన్నో పర్యావరణహిత కార్యక్రమాలు చేపట్టి, లక్షలాది మొక్కలను నాటించడం వాటిని సంరక్షించడం జరుగుతుందని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా సుమారుగా 18వేల మొక్కలను స్వయంగా నాటి ట్రీ మ్యాన్ ఆఫ్ తెలంగాణ పురస్కారం అందుకున్న సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం మార్గదర్శకత్వంలో సింగరేణి వ్యాప్తంగా మొక్కలను నాటించి వనాలను సైతం పెంపుతున్నట్టు తెలిపారు. అంతేకాకుండా చెట్లను పెంచడం వలన కలిగే లాభాలను తెలియజేస్తూ, అవగాహన కల్పిస్తు పరిసర గ్రామాల ప్రజలకు మొక్కలను పంపిణీ చేయించి నాటించడం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరు వీలయినన్ని మొక్కలు నాటుతూ, మన బంధుమిత్రులతో కూడా మొక్కలు నాటిస్తు, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.




# బొగ్గు గనుల వేలాన్ని వ్యతిరేకిస్తూ.. ఏఐటీయూసి ఆద్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

రామగిరి-ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల వేలాన్ని వేయడాన్ని వ్యతిరేకిస్తూ ఏఐటీయూసి ఆద్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా అన్ని జీఎం కార్యాలయాల ముందు ఐదు రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు కార్యక్రమాన్ని



తలపెట్టింది. ఈ సందర్భంలో భాగంగా రిలే నిరాహార దీక్ష రెండవ రోజు ఆర్జీ-3 ఏపిఏ శిబిరాన్ని ఏఐటీయూసి అధ్యక్షులు కామ్రేడ్ సీతారామయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో బొగ్గు బ్లాకులను సింగరేణికే బే షరతుగా కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే అన్ని రాజకీయ పార్టీలను, ట్రేడ్ యూనియన్లను కలుపుకోని పోరాటాలను ఉధృతం చేస్తామని అన్నారు. ఏఐటీయూసి నాయకులు వైవి రావు, జూపాక రాంచందర్, ఎంఆర్సి రెడ్డి, సమ్మయ్య, డిటి రావు, గంగాధర్, వెంకటస్వామి, పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించిన వివాహిత

## తనకు న్యాయం చేయాలని వేడుకోలు

రామగిరి-ప్రభాతవార్త

నెల రోజులైనా తనకు న్యాయం జరగట్లేదని, న్యాయం కోసం పోరాడితే చంపేస్తామని, బెదిరింపులకు గురి చేస్తున్నారని మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన వివాహిత మంగళవారం రామగిరి పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించింది. వివరాల్లోకి వెళ్తే పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన శివ కుమార్ తన పిల్లలని చంపుతానని, బెదిరింపులకు గురి చేసి, అనంతరం పెళ్లి చేసుకుంటానని నమ్మబలికించి అన్నిరకాలుగా వాడుకోని మోసం చేసాడని మే 25న రామగిరి పోలీస్ స్టేషన్‌లో అతనిపై, అతని కుటుంబ సభ్యులపై ఫిర్యాదు చేసింది. అంతేకాకుండా తన వద్ద నుండి డబ్బులు తీసుకోని ఇవ్వట్లేదని ఫిర్యాదులో పేర్కొంది. అయితే నెల రోజులు దాటినా శివ ఇంకా పరారీలోనే ఉన్నాడని తెలిపింది. జూలై 08 సోమవారం రాత్రి బాధితురాలు మెడికల్ షాప్ వెళ్తుండగా శివ తమ్ముడు, చెల్లెలు కేసు విషయం రాజీ పడాలని, లేదంటే చంపేస్తామని బెదిరించారని ఆవేదన వ్యక్తం చేసింది. శివ, అతని కుటుంబ సభ్యుల వల్ల తనకు ప్రాణహాని ఉందని. ఇప్పటికైనా వారిని అరెస్టు చేసి తనకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించింది.



# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

## -ఎంపీడీఓ శైలజ రాణి

రామగిరి-ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని రామగిరి ఎంపీడీఓ శైలజ రాణి అన్నారు. మండలంలోని వెంకట్రావ్‌పల్లె గ్రామ పంచాయతీ పరిధిలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి ఆరు మొక్కలు పంపిణీ చేశారు. అవెన్యూ ప్లాంటేషన్ కు సంబంధించి మొక్కలను నాటారు. వారు మాట్లాడుతూ మొక్కలను నాటడమే కాదు వాటిని సంరక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని, నాటిన మొక్కలను బ్రతికించుకునే బాధ్యత అందరిపైన ఉందన్నారు. నాటిన మొక్క పెద్దదై రాబోయే తరాలకు ఎంతగానో ఉపయోగపడుతు ఉందని, మొక్క చెట్టుగా ఎదిగి మనకు తిరిగి ఆక్సీజన్ ను అందించి మనల్ని కాపాడుకునేందుకు ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరి, మహిళలు పాల్గొన్నారు.





## ఘనంగా 76వ ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండల కేంద్రంలో మంగళవారం రోజున అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 76 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో స్టూడెంట్స్ ఫర్ సేవ పెద్దపల్లి జిల్లా కన్వీనర్



సందనవేణి ఓమేష్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సందనవేణి ఓమేష్ మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 1949 జూలై 9న ఢిల్లీ కేంద్రంలో ప్రారంభమై జాతీయవాద సిద్ధాంతాలతో ప్రారంభమై విద్యార్థులను జ్ఞాన శీల ఏకత సాధనలకై జాతీయ పున: నిర్మాణం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘం అని చెప్పారు. విద్యారంగ సమస్యలను ఎత్తిచూపుతూ విద్యార్థుల గొంతుకగా మారి ఎన్నో ఉద్యమాలు నిర్వహించింది. నేటికీ 76 వసంతాలు పూర్తిచేసుకుని అతిపెద్ద విద్యార్థి సంఘంగా నేడు ప్రపంచవ్యాప్తంగా అవతరించింది. పాఠశాల స్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వరకు ప్రతి ఒక్క విద్యార్థిని జాతీయ భావ సిద్ధాంతాల వైపు నడిపిస్తూ దేశ హితం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘం ఏబీవిపి అని కొనియాడారు. కేవలం 05 మంది తో మొదలైన జాతీయవాద భావలతో విద్యార్థుల సమస్యలపైన నిరంతరం పోరాటం చేస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా ఆవిర్భవించిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 76వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మారం ఓం ప్రకాష్,శ్రావణ్,అఖిల్,సాగర్, హరీష్,అనిల్, స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత

జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండల కేంద్రంలో మంగళవారం రోజున బిజెపి మండల అధ్యక్షులు కొప్పుల మహేష్ ఆధ్వర్యంలో తహసీల్దార్ బషీరుద్దీన్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కొప్పుల మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తుందని



అన్నారు. ప్రధానంగా ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులు పైబడినా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పేరుతో ఇచ్చిన హామీని నెరవేర్చలేక పోవడం దురదృష్టకరం,మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా కాకుండా సబ్ కమిటీలు అభిప్రాయాల పేరుతో కాలయాపన చేయడం విడ్డూరం బిజెపి కిసాన్ మోర్చా రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో రైతులకు విషయంలో ఇచ్చిన అన్ని హామీలను ఎటువంటి అంక్షలు లేకుండా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో రైతులను సంఘటిత పరిచి ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని ఈ ప్రభుత్వాన్ని బిజెపి కిసాన్‌మోర్చా హెచ్చరిస్తున్నది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చా మండల అధ్యక్షులు లక్కాకుల రమేష్,మండల కార్యదర్శి ఆవుల రాజు,సంగెం వేణుగోపాల్,మల్లెతుల ఆంజనేయులు,దావా సంపత్‌రెడ్డి,భూసారపు రవీందర్,మోహన్‌రెడ్డి,కోడూరి రాజు,గనివేని అజయ్,నగునూరి సురేష్,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఏవో

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామాల్లో మంగళవారం ఎలిగేడు వ్యవసాయ అధికారి ఉమాపతి ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల స్టాక్ రిజిస్టర్లు ఎరువుల వివరాలను అడిగి తెలుసు కున్నారు. గురువుల విక్రయాలను ఈపాస్ మెషిన్ తో సరి చేశాడు. ఈ పాస్ మిషన్ ద్వారానే ఎరువుల విగ్రహాలు చేయాలని సూచించారు. బిల్ బుక్కులను పరిశీలించారు. రైతులకు అవసరమున్న ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు. పంట వివరాలు పరిశీలించి నమోదు చేశారు.వీరి వెంట సహకార సంఘం సీఈవో విక్రం రాజులు ఉన్నారు.

## రెండవ రోజు కొనసాగిన ఏఐటియుసి రిలే నిరాహార దీక్ష

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఏరియా జిఎం కార్యాలయం ముందు గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రిలే నిరాహార దీక్ష రెండవ రోజు మంగళవారం కొనసాగింది. కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలాన్ని



వ్యతిరేకిస్తూ ఈ రిలే నిరాహార దీక్ష చేపట్టారు. యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య దీక్ష శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. బొగ్గు బ్లాకుల వేలంతో సింగరేణి భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందని, ఇప్పటికే సింగరేణిలో చాలా వరకు బొగ్గు గనులు త్వరలో మూతపడనున్నాయని, ఈ తరుణంలో కేంద్రం బొగ్గు గనుల వేలాన్ని వేయడంతో సింగరేణికి భవిష్యత్ ఉండదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల వేలాన్ని వెంటనే మానుకోవాలని, తెలంగాణలోని కోయగూడెం, సత్తుపల్లి, శ్రావణపల్లి, కెకె 6 బొగ్గు బ్లాక్‌లను వెంటనే సింగరేణి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూడోసారి గెలిచిన బిజెపి ఇప్పటికే అనేక కార్మిక వ్యతిరేక విధానాలను చేపట్టి, కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాసే విధంగా దొంగ చట్టాలను రూపొందిస్తుందని, తప్పుడు కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోకుంటే దేశ వ్యాప్త సమ్మెకు సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్.ప్రకాష్, ఉప ప్రధాన కార్యదర్శి వైవి రావు, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజారత్నం, బ్రాంచి సెక్రటరీ జిగురు రవీందర్, బ్రాంచి ఉపాధ్యక్షులు అన్నారావు, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బుర్ర తిరుపతి, నాయకులు ఎ.రవికుమార్, శంకర్, శ్రీనివాస్, అశోక్ గౌడ్, కుమార్, లింగయ్య, అశోక్, సురేష్, సంతోష్ తదితరులున్నారు.

## రెస్క్యూ జిఎంకు ఘన సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి రెస్క్యూ జిఎంగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కె.శ్రీనివాస్ రెడ్డిని యైటింక్లయిన్‌కాలనీలోని సిఇఆర్ టెక్నీస్ క్లబ్ సభ్యులు మంగళవారం



ఘనంగా సన్మానించారు. వకీలుపల్లి ప్రాజెక్ట్ అధికారి నుంచి రెస్క్యూ జిఎంగా పదోన్నతి పొందడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. భవిష్యత్‌లో ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల శ్రీనివాస్, చంద్రశేఖర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, బెక్కం రవి, మేరుగు శేఖర్, సంజీవ్ యాదవ్, బంగారు వెంకటేశ్వర్లు, పింగిళి కృష్ణ రెడ్డి, అవదూత వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, శశి, అశోక్ తదితరులున్నారు.

## వల్లంపట్ల జడ్పిహెచ్‌ఎస్‌లో షీ టీం బృందం సమావేశం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త.

మహిళల, బాలికల రక్షణ షీ టీంలదేనని సిరిసిల్ల షీటీం సిబ్బంది పేర్కొన్నారు. మండలంలోని వల్లంపట్ల జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో బాలికలకు షీ టీమ్స్ బృందం పలు సూచనలు చేశారు. బాలికలు ఆకతాయిల వలన వేధింపులకు గురైనప్పుడు నిర్భయంగా షీ టీమ్స్‌ను సంప్రదించాలని బాలికలకు తెలిపారు. బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడిన వెంటనే నిర్భయంగా షీ టీం పోలీసులకు తెలపాలని షీ టీం బృందం బాలికలకు తెలిపారు. సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని బాలికలకు సూచించారు. బాలికలకు సమస్యలు ఎదురైనప్పుడు 8712656425 నెంబర్‌కు సంప్రదించాలని, అది కాకుండా 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని షీ టీం బృందం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసిన తెలంగాణ మినిమం వెజేస్ బోర్డు చైర్మన్

గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర మినిమం వెజేస్ బోర్డు చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పూలబొకే అందజేసి తన నియామకానికి సహకరించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అదేవిధంగా ప్రభుత్వ సలహా దారుడు హర్కార వేణుగోపాల్



రావును సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మినిమం వెజేస్ బోర్డు చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్‌ను ఆయన శాలువా కప్పి సన్మానించారు. అంతేగాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని కూడా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమాల్లో మినరల్ డెవలప్‌మెంట్ చైర్మన్ ఎరవత్ అనిల్, ఐఎన్‌టియుసి క్యాంపెనింగ్ ఇన్‌ఛార్జి వికాస్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## చట్టాన్ని కాపాడాల్సిన పోలీసు అధికారులకే రక్షణ కరువైతే అణగారిన వర్గాల ప్రజలకు ఎక్కడ రక్షణ

### - ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

క్రమశిక్షణకు మారుపేరైన పోలీసు శాఖలో కూడా ఇన్ని దారుణాలు, కుల వివక్షలు జరిగితే... చట్టాన్ని కాపాడాల్సిన పోలీసు అధికారులకే రక్షణ కరువైతే... అణగారిన వర్గాల ప్రజలకు ఎక్కడ రక్షణ అని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్ట్ బొంకూరి మధు ప్రశ్నించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ ఉదాంతం చూస్తేచాలా బాదేసిందని ఆయన పేర్కొన్నారు. దళితులు ఎంత చదువుకున్న, ఎంత పెద్ద స్థాయి ఉన్నత ఉద్యోగాలు వెలగబెట్టిన, ఎంత స్థాయికి ఎదిగిన కుల రక్కసికోరల నుంచి బయట పడలేకపోతున్నారని, వేధింపుల నుంచి బయట పడలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో భవిష్యత్ ఉన్న ఒక ఎస్ఐ తోటి ఉద్యోగులు, పై అధికారుల కుల వివక్షతో వేధింపులకు గురి చేస్తే భరించలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడని, ఎందుకు ఇంత కుల వివక్ష, వేధింపులు, దేని కోసం దళిత సామాజిక వర్గంలో పుడితే వారు మనుషులు కాదా అని ప్రశ్నించారు. ఎస్ఐ శ్రీనివాస్ ఆత్మహత్య బాధాకరమని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎస్ఐ శ్రీనివాస్ మరణంపై తెలంగాణ ప్రభుత్వం స్పందించి, బాధ్యులైన వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒక మనిషి మరణించే ముందు మరణ వాంగ్మూలం కంటే పెద్ద సాక్షం ఏది ఉండదని, శ్రీనివాస్ వాంగ్మూలంలో చెప్పిన పేర్లను అన్నింటిని పరిగణలోకి తీసుకొని అందరిపై హత్య కేసుతోపాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

